ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

30.7.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 54 | పేజీలు : 18 Pages : 18 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana






నిమిష ఉరిశిక్ష రద్దు

## అవాస్తవం

- ఉరిశిక్ష రద్దయ్యిందన్న వార్తలను ఖండించిన కేంద్రం

04



ఉగ్రమూకలను అణచివేస్తే

# సంతోషించరా!

## ఆపరేషన్ సింధూర్‌పై సందేహాలా?

03

- మాజీ హోంమంత్రికి ఉగ్రవాదుల ఉనికిపై అనుమానాలా?
- లోక్‌సభలో సింధూర్ ఆపరేషన్‌పై రెండో రోజు అమిత్ షా ప్రసంగం
- చిదంబరం వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్

"పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారణంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ చేపట్టిన ఆపరేషన్‌పై విపక్షాలు సంతోషం వ్యక్తం చేస్తాయనుకుంటే.. సందేహాలు వ్యక్తం చేస్తున్నాయంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రవాదులను మట్టుబెడితే ఆనందం వ్యక్తం చేస్తారనుకున్నానని.. కానీ విపక్ష సభ్యులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచించాలంటూ హితవుపలికారు."

**న్యూఢిల్లీ, జూలై 29:** ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో అమిషా మాట్లాడారు. ఉగ్రవాదులు చనిపోయారన్న సంతోషం వారిలో కనిపించలేదని చెప్పారు. ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారనేందుకు.. ఆధారాలు ఉన్నాయా అన్న చిదంబరం ప్రశ్నకు అమిత్‌షా స్పందించారు. పాక్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. పాక్‌కు క్లీన్‌చిట్ ఇవ్వాల్సిన అవసరం ఏంటంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం తగదని హితవు పలికారు. ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచి

మిగతా 4 లో

# వీడెక్కడి మొగుడండీ!

- భార్యా, పిల్లలను వదిలేసి 'ట్రాన్స్‌జెండర్'తో సహజీవనం
- భార్య ఆత్మహత్యా యత్నం



06



యూరియాపై

## తప్పుడు లెక్కలు

03

- లెక్కకు మిక్కలిన యూరియా ఎక్కడుంది
- బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాల
- బిజెపి అధ్యక్షుడు రామ్

## ప్రాజెక్టులను ఆధునీకరిస్తాం

- ప్రాజెక్టుల్లో పేరుకున్న పూడికను తొలిగిస్తాం
- 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- మంత్రి అడ్లూరితో కలిసి సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి



**నాగార్జునసాగర్, జూలై 29:** రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని, అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

మిగతా 2 లో

కాలుష్యరహిత నగరంగా

## హైదరాబాద్



- 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు
- అధికారులకు సీఎం రేవత్ ఆదేశం

02

హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.



బుల్లెట్‌కు ఫిరంగులతో

## సమాధానం చెప్తాం

ప్రధాని నరేంద్ర మోదీ

04

బీసీ రిజర్వేషన్ల కోసం

## 72 గంటల నిరాహార దీక్ష

- ప్రభుత్వ అనుమతితో 4 నుంచి దీక్షకు దిగుతా
- లేదంటే ఎక్కడుంటే అక్కడే దీక్ష చేస్తా : కవిత హెచ్చరిక

03





## కాళేశ్వరం నివేదిక సిద్ధం

- సీల్డ్ కవర్‌లో ఉంచిన పీసీ ఘోష్ కమిషన్
- త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించే అవకాశం

02


కాళేశ్వరం కమిషన్ నివేదికను పీసీ ఘోష్ కమిషన్ త్వరలోనే ప్రభుత్వానికి ఇవ్వనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కాళేశ్వరం కమిషన్ నివేదికను సీల్డ్ కవర్‌లో ఉంచారు. దాదాపు 500 పేజీలతో తుది నివేదికను కమిషన్ ఇవ్వనుంది.

## సీఎం రమేశ్ ఇంటికి వెళ్లావా? లేదా?

- రమేశ్ వ్యాఖ్యలపై ఎందుకు సమాధానం లేదు
- కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్

03





# కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్

## 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు

## అధికారులకు సీఎం రేవత్ ఆదేశం

**హైదరాబాద్, జూలై 29:** హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారంరాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# పౌరసరఫరాల శాఖలో భారీ స్కాం

## రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారుల పాత్ర

## ఈడీకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు



**హైదరాబాద్, జూలై 29:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ స్కాంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈ కుంభకోణంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డినే ప్రధాన పాత్రధారులు అని పేర్కొన్నారు. పౌరసరఫరాల శాఖలో కుంభకోణంపై మాజీ మంత్రి గంగుల కమలాకర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి)కి ఫిర్యాదు చేశారు. అనంతరం తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి సుదర్శన్ మాట్లాడుతూ.. పద్దెనిమిది నెలల క్రితం జరిగిన ధాన్యం కొనుగోలు -టె-ండర్ల కుంభకోణంపై ఇప్పటికే ఎనిమిది సార్లు ప్రెస్‌మీట్ పెట్టామని, ఇదే అంశంపై అసెంబ్లీలో తమ నేతలు కెటిఆర్, హరీశ్‌రావు లేవనెత్తినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని అన్నారు. దీనిపై హైకోర్టును కూడా ఆశ్రయించామని తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి బిడ్డర్లు ధాన్యం టన్నుకు రూ.2230 అదనంగా వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపించారని ఆరోపించారు. అక్రమంగా డబ్బులు చేరిన 187 ఖాతాల వివరాలను సేకరించామని తెలిపారు. ఇందులో మనీలాండరింగ్ జరిగిందని పేర్కొన్నారు. తాము సేకరించిన ఆధారాలతో ఇడికి ఫిర్యాదు చేశామని చెప్పారు. ఇడితో పాటు- సిబిఐ, డైరెక్టరేట్ ఆఫ్ ఇం-టె-లిజెన్స్‌కు కూడా ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. మొత్తం 700 పేజీలకు పైగా బుక్‌లెట్ తయారుచేసి దర్యాప్తు సంస్థలకు పంపిస్తున్నట్లు- వెల్లడించారు. ఈ కుంభకోణంలో తప్పకుండా దోషులకు శిక్ష పడుతుందని .. ఎవ్వరూ తప్పించుకోలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖలో జరిగిన ఈ కుంభకోణంపై బిజెపి స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఈ దోపిడీని బయటపెట్టామని అన్నారు. రూ.423 కోట్లు- వివిధ బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ అయ్యాయని చెప్పారు. ఎన్నిసార్లు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు అడిగినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడమే ఈ కుంభకోణం జరిగిందని అనడానికి రుజువని అన్నారు. ఈ అవినీతి ఇంకా కొనసాగుతూనే ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు టెండర్లలో మొదటి నుంచి అవకతవకలు జరిగాయని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రభుత్వ ఖజానాల్లోకి రావాల్సిన డబ్బులు ప్రైవేటు- వ్యక్తుల ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ స్కాంపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని తెలిపారు. ఈ కుంభకోణంపై ఎసిబి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దర్యాప్తు సంస్థల మీద తమకు విశ్వాసం ఉందని, అందుకే రాష్ట్రంతో పాటు కేంద్రంలో దర్యాప్తు సంస్థలకు ఈ కుంభకోణంపై ఫిర్యాదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ స్కాంపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇప్పటికైనా నోరు తెరవాలని డిమాండ్ చేశారు.

# అక్కను హత్యచేసిన తమ్ముడి అరెస్ట్

**రంగారెడ్డి,జూలై29:** తల్లిదండ్రులు వద్దన్న వ్యక్తితో మాట్లాడుతోందని అక్కను హత మార్చిన తమ్ముడిని రంగారెడ్డి జిల్లా కొత్తూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు మండలం పెంజర్లకు చెందిన దేశాల రాఘవేందర్‌కు రుచిత, రోహిత్ సంతానం. రుచిత డిగ్రీ పూర్తి చేసే ఇంటి వద్ద ఉండగా కుమారుడు రోహిత్ ఓ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. రుచిత, అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేశ్ గతకొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. విషయం యువతి తల్లిదండ్రులకు తెలియడంతో పంచాయితీ పెట్టి దినేశ్‌ను మందలించారు.సోమవారం తల్లిదండ్రులు పనికి వెళ్లగా.. ఇంట్లో రుచిత, ఆమె సోదరుడు రోహిత్ మాత్రమే ఉన్నారు. ఆ సమయంలో దినేశ్‌తో రుచిత మాట్లాడటాన్ని గమనించిన రోహిత్.. సోదరిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో గొడవకు దిగి ఆమె గొంతుకు వైరు బిగించి హత్య చేశాడు. కుమారుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి రాఘవేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మంగళవారం కొత్తూరు టౌన్‌లోని పెంజర్ల క్రాస్ రోడ్డు వద్ద రోహిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. దినేశ్‌తో అక్క తరచూ ఫోన్‌లో మాట్లాడుతోందనే హత్య చేసినట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు. దీంతో పోలీసులు అతడిని రిమాండ్‌కు తరలించారు.

# భూ వివాదం కేసులో రేవంత్ రెడ్డికి ఊరట

## పెద్దిరాజు తదితరులు వేసిన పిటిషన్ తిరస్కరణ

## ఫిర్యాదుదారుకు కోర్టు ధిక్కరణ కింద నోటీసులు



**న్యూఢిల్లీ, జూలై 29:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది.అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధింన అంశాలతో పాటూ జడ్జిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. భూ వివాదం వ్యవహారంలో సొసైటీ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్య పై పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి 2020లో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. ఫిర్యాదు దారు ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది. రేవంత్‌పై నమోదైన కేసును కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పు అనంతరం.. కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పెద్దిరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిష్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం డిస్మిస్ చేసింది.పిటిషన్‌లో.. ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు. ఒక న్యాయవాదిగా న్యాయమూర్తిపై వ్యాఖ్యలు చేస్తూ .. పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.పెద్దిరాజుతోపాటు- ఆయన తరఫు న్యాయవాది రితేష్ పాటిల్‌కు ధర్మాసనం కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణకు పిటిషనర్ పెద్దిరాజు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలిచ్చింది. కోర్టు సాక్షిగా పిటిషనర్ తరఫు న్యాయవాది రితీష్ పాటిల్ క్షమాపణ కోరారు. అందుకు నిరాకరించిన సీజేఐ.. పిటిషన్ రాసేటప్పుడు, దాఖలు చేసేటప్పుడు గుడ్డిగా ఎలా వేశారని ప్రశ్నించారు. పిటిషన్ ఉపసంహరించుకునేందుకు అనుమతివ్వాలని న్యాయవాది రితీష్ పాటిల్ కోరగా.. అందుకు సీజేఐ నిరాకరించారు. పిటిషన్ దాఖలు చేసే ముందు న్యాయవాదిగా అన్ని విషయాలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీసుపై లిఖిత పూర్వకంగా సమాధానం ఆదేశించారు. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని స్పష్టం చేస్తూ... విచారణ ఆగస్టు 11కు వాయిదా వేశారు.

# రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునీకరిస్తాం

మొదటి పేజీ తరువాయి



స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జున సాగర్ మనకు ఆధునిక దేవాలయం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందన్నారు. 18 ఏళ్ల తర్వాత జులైలోనే నాగార్జున సాగర్ జలాశయం నిండిందని తెలియజేశారు. సాగర్ కు నెహ్రూ గాంధీ పునాది వేస్తే, ఇందిరాగాంధీ ప్రారంభించారని, 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించిన గొప్ప ప్రాజెక్టు ఇది అని కొనియాడారు. సాగర్ కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని ప్రతీ ఎకరాకు నీరు చేరిందని, మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి పండిందని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు- వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు- అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు- నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు- ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.



# మరోమారు హైడ్రా దూకుడు

## మూసీ కాలువలో భారీ కబ్జాల కూల్చివేత



**హైదరాబాద్, జూలై 29:** హైడ్రామరోమారు కొరడా ఝుళిపించింది. ఆక్రమణలపై వేటు వేసింది. హైదరాబాద్ ఎంజీబీఎస్ వద్ద మూసీ నదిలో ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొలగించారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు మూసీలో మట్టి పోసి పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు. ఒక్కో బస్సు నుంచి రూ.300, ఒక్కో గుడిసె నుంచి రూ.1000 వసూలు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ స్థలంపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో అధికారులు స్పందించారు. ప్రభుత్వ ఆదేశాలతో పార్కింగ్ స్థలాన్ని హైడ్రా పరిరక్షించింది. ఇలా మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. చదును చేసి షెడ్డులు నిర్మించిన కబ్జాదారులు కిరాయికి ఇస్తున్నారు. మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టారు. 3.10 ఎకరాల మేర కబ్జా చేసి షెడ్డు నిర్మించిన ఆక్రమణ దారు తికారంసింగ్ అక్రమ వ్యాపారం చేస్తున్నారు. అలాగే 1.30 ఎకరాల మేర కబ్జా చేశారు ఆక్రమణ దారు పూనమ్ చాంద్ యాదవ్. 5.22 ఎకరాల మేర కబ్జా చేశారు జయకృష్ణ. కబ్జా చేసిన వారంతా అక్కడ షెడ్లు వేసి.. వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. బస్సులు, లారీల పార్కింగ్ కోసం కిరాయికి ఇస్తూ ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ గర్భంలో మట్టిపోసి షెడ్డులని నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించా రు. నర్సరీ బిజినెస్ నిర్వహణ, ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు తీసుకుంటు-న్న చర్యలపై పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం నివేదిక సిద్ధం

**హైదరాబాద్,జూలై 29 :** కాళేశ్వరం కమిషన్ నివేదికను పీసీ ఘోష్ కమిషన్ త్వరలోనే ప్రభుత్వానికి ఇవ్వనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కాళేశ్వరం కమిషన్ నివేదికను సీల్డ్ కవర్‌లో ఉంచారు. దాదాపు 500 పేజీలతో తుది నివేదికను కమిషన్ ఇవ్వనుంది. 3 వేల పేజీలతో మొ-త్తం డాక్యుమెంట్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఆగస్టు ఒకటి లేదా రెండో తేదీన నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి నివేదికను స్వీకరించి.. ప్రభుత్వానికి సమర్పించే అవకాశాలున్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చోటు చేసుకున్న లోపాలు, వాటి ఆధారాలతో భారీ నివేదికను సిద్ధం చేశారు. కమిషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు నిధులు విడుదల చేసినట్లు పీసీ ఘోష్ కమిషన్ గుర్తించింది. విచారణ సందర్భంగా ఐఏఎస్ అధికారులు చెప్పిన అంశాలపై ప్రత్యేక ప్రస్తావన చేసింది. ఐఏఎస్, ఇంజనీర్లకు సమన్వయ లోపం ఉన్నట్లు- కమిషన్ గుర్తించింది. నాటి ప్రభుత్వ పెద్దలు నేరుగా క్షేత్రస్థాయి సిబ్బందితో సంప్రదింపులు చేయడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు సమాచారం లేకుండా పోయింది. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదు. పూర్తిస్థాయి అనుమతులు లేకుండానే డిజైన్ల మార్పు చేసినట్లు- గుర్తించారు. డీపీఆర్ మార్పులు, మొదట్లో చెప్పిన డీపీఆర్, తర్వాత డీపీఆర్లో మార్పులు, నిధుల సేకరణ ఎలా జరిగిందో వివరించే అవకాశం ఉంది. హైలెవల్ కమిటీ అనుమతి లేకుండానే బడ్జెట్ రిలీజ్ గుర్తించింది. మూడు బ్యారేజీలకు సంబంధించిన ఆర్థిక పరమైన అంశాలను వేరువేరుగా పొందుపర్చింది. అధికారుల తప్పిందం అంశాలపై లీగల్ అంశాలతో సిఫార్సు చేసింది. బహిరంగ విచారణ సందర్భంగా సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో అంశాలను చేర్చింది. గతేడాది జూన్ నుంచి కమిషన్ ప్రత్యక్ష విచారణ చేపట్టింది. వందల అఫిడవిట్లు, బహిరంగ విచారణలు, ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికలు, విజిలెన్స్, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గత ప్రభుత్వం ఆమోదించిన మంత్రి మండలి మినిట్స్, ప్రభుత్వం సమర్పించిన వేల పేజీల సమాచారాన్ని కమిషన్ పరిశీలించింది. అన్నింటి నుంచి కీలక ఆధారాలను సేకరించింది. 3 బ్యారేజీల్లో లోపాలు, వాటికి సంబంధించిన ఆధారాలతో నివేదికను సిద్ధం చేసిందని తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌లు కమిషన్ విచారణకు హాజరైన విషయం తెలిసిందే.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 30 జూలై 2025 హైదరాబాద్


# బీసీ రిజర్వేషన్ల కోసం 72 గంటల దీక్ష

- ప్రభుత్వ అనుమతితో 4 నుంచి దీక్షకు దిగుతా
- లేదంటే ఎక్కడుంటే అక్కడే దీక్ష చేస్తా
- జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరిక



**హైదరాబాద్, జూలై 29:** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో తాను 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ.. 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తోనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని చెప్పారు. తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారని మరి తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే సానుకూల తీర్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో కేసు వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఒప్పందం కారణంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదని కవిత ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో కేసు వేయాలన్నారు. తాము ఢిల్లీలో చేసే ధర్నాకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటు-న్నారు... ఇదేమైనా సత్రం భోజనమా ? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అఫీషియల్ గా అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఢిల్లీకి రావాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, అన్ని రాజకీయ పార్టీలకు ప్రభుత్వం లేఖలు రాయలన్నారు. పొన్నం ప్రభాకర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం డ్రామా చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా శూన్యం అని రిజర్వేషన్ల విషయంలో బీజేపీ తప్పించుకుంటోందని విమర్శించారు. బీజేపీ బీసీ సీఎం, బీసీ పీఎం అంటు-న్న బీజేపీకి బీసీలపై చిత్తశుద్ధి లేదని కవిత ధ్వజమెత్తారు.

# యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

- లెక్కకు మిక్కలిన యూరియా ఎక్కడుంది
- ప్రభుత్వం తక్షణమే జవాబు చెప్పాలి
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సున్నా
- ఖమ్మం ఇక బిజెపి అడ్డా కాబతోంది
- బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాల
- జిల్లా పర్యటనలో కార్యకర్తల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



**ఖమ్మం, జూలై 29:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేంద్రప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్‌లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని.. కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు. ఖమ్మం నగరంలో రామచంద్రరావు రోడ్ షో నిర్వహించారు. నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. అభివృద్ధి మాత్రం లేదని రామచంద్రరావు ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ అభ్యర్థులదే విజయమని జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గడ్డ కాదని.. చాలామంది కమ్యూనిస్టులు తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని స్వాగతం పలికారు. బీసీ రిజర్వేషన్ విషయంలో తాము చిత్తశుద్ధితో ఉన్నామని రామచంద్రరావు నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆక్షేపించారు. బీసీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఏ పార్టీలో అయినా ఆ పార్టీ నాయకుడు లేదా ముఖ్యమంత్రి స్థాయి నేతలు ఆయా రాష్ట్రాల్లో పాదయాత్రలు చేస్తారని.. కానీ కాంగ్రెస్‌లో ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ జయంతి నటరాజన్ పాదయాత్ర చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దీన్ని బట్టి కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందో అర్థమవుతోందని విమర్శించారు. కాంగ్రెస్‌ది బీసీ రిజర్వేషన్ కాదని.. ముస్లింల రిజర్వేషన్ అని ఆరోపించారు. కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోందని విమర్శించారు. తాము ముస్లింల రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాదని క్లారిటీ-ఇచ్చారు. ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏం చేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఖమ్మం, నల్గొండ జిల్లా నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పని చేయనివ్వటం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకోవాడం కోసమే తన సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని, అందువల్లే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతుంది. ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదు. కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద దేశంలో ప్రతి రైతుకు డబ్బులు పడ్డాయి. ఖమ్మంలో కూడా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ, ఖమ్మం జిల్లా ప్రజలు బీజేపీ మీద విశ్వాసంతో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.

# రేపటి నుంచి మీనాక్షి పాదయాత్ర

**ఆగస్టు 6వరకు పాదయాత్ర**

**స్థానికులతో కలిసి శ్రమదాన కార్యక్రమాలు**

**మీనాక్షి పాదయాత్రపై టీపీసీసీ చీఫ్ వెల్లడి**

**హైదరాబాద్,జూలై 29 :** జులై 31 నుంచి ఆగస్టు 6వరకు పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పరిగి నియోజకవర్గం నుంచి మొదలై వర్ధన్నపేట వరకు పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు పాల్గొననున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధతలో భాగంగా వారం పాటు ఎంపిక చేసిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు పాదయాత్రలు, శ్రమదానం నిర్వహించనున్నారు. జులై 31న పరిగి నియోజకవర్గంలోని రంగాపూర్‌లో సాయంత్రం 5 గంటలకు పాదయాత్ర ప్రారంభిస్తారు. మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్ సహ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలు ఆరోజు రాత్రి అక్కడే బస చేస్తారు. మరుసటి రోజుఆగష్టు 1 ఉదయం శ్రమదానం కార్యక్రమం ఉంటుంది. ఆగష్టు 2న అందోల్ , 3న ఆర్మూర్ , 4న ఖానాపూర్ (ఆదిలాబాద్), 5న చొప్పదండి (కరీంనగర్), 6న వర్ధన్నపేట (వరంగల్) నియోజకవర్గాల్లో పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలు ఉంటాయి. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేతలు వివరించనున్నట్లు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. పది ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలతో సమావేశం జరిగిందని, నామినేటెడ్ పోస్టుల కోసం సుదీర్ఘ చర్చ జరిగింది. కార్పొరేషన్ల పోస్టులు, డైరెక్టర్ల కోసం సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. బీసీల పట్ల కవిత పది ఏండ్లు అధికారంలో ఉండి ఎందుకు మాట్లాడలేదు. ఇప్పుడు బీసీల గురించి వల్మబోసినా కవితను ఎవరు నమ్మరు. మేము అధికారంలోకి వచ్చాక రెండు చట్టాలు తీసుకొచ్చాం. గంగుల కమలాకర్ పది ఏండ్లు మంత్రిగా ఉండి బీసీల రిజర్వేషన్ను తగ్గిస్తే ఎందుకు మాట్లాడలేదు. ముఖేష్ గౌడ్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిండు. ముఖేష్ గౌడ్, శివ శంకర్ విగ్రహం పెట్టాలని అడుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి విగ్రహాలు పెడతాం' అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.






# సృష్టి టెస్ట్ ట్యూబ్ కేసులో సంచలన విషయాలు

**సరోగసి పేరుతో డబ్బులు దండుకున్న నమ్రత**

**హైదరాబాద్,జూలై 29 :** సృష్టి టెస్ట్ ట్యూబ్ కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఐవిఎఫ్ కోసం వస్తున్న దంపతులను సరగోసి వైపు మళ్లించినట్లు- పోలీసులు గుర్తించారు. ఇక్కడ సరోగసికి సంబంధించిన వ్యవస్థ లేకున్నా బురిడీ కొట్టించారు. గిరిజన బిడ్డలను తీసుకుని వచ్చి సరోగసి బిడ్డలుగా నమ్మించారని గుర్తించారు. ఐ వి ఎఫ్ అయితే రెండు మూడు లక్షలు మాత్రమే వస్తాయని భావించింది నమ్రత.. సరోగసి అయితే దంపతుల ఆర్థిక స్తోమతను బట్టి వసూలు చేయొచ్చని భావించింది. సరోగసి కోసం 30 నుంచి 50 లక్షల రూపాయలను వసూలు చేసింది. ఇప్పటికే 30 మందికి పైగా సరోగసి కోసం డబ్బులు కట్టినట్లు- గుర్తించారు. పోలీసులకు సరోగసి బాధితుల లిస్ట్ లభ్యమైనట్లు- సమాచారం. ఐవిఎఫ్ కోసం వస్తున్న వారు హైదరాబాద్ సెంటర్ ను కాంటాక్ట్ చేస్తే వైజాగ్ కి పంపించి డబ్బులు వసూలు చేసినట్లు- గుర్తించారు. వైజాగ్ కి వచ్చే దంపతులను విజయవాడ హైదరాబాద్ పంపించి వసూళ్లకు పాల్పడ్డారు. దంపతులకు అనుమానం రాకుండా సరోగసి మదర్ తో కాంటాక్ట్ లేకుండా జాగ్రత్త పడింది నమృత. ఇప్పటివరకు ఎన్ని సరోగసిలు జరిగాయన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# సీఎం రమేశ్ ఇంటికి వెళ్లావా? లేదా?

**రమేశ్ వ్యాఖ్యలపై ఎందుకు సమాధానం లేదు**

**కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్**



**హైదరాబాద్, జూలై 29 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. రాజ్యసభ ఎంపీ సీఎం రమేష్ ఇంటికి వెళ్లిన విషయంపై కేటీఆర్ ఎందుకు స్పష్టత ఇవ్వడంలేదని అడిగారు. కెటిఆర్ అబద్దాలకోరు అనేది సీఎం రమేష్ మాటల్లో తెలుస్తుందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు కాలేదని కేటీఆర్ ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కశాతం ఓట్లు తేడా వస్తే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లన్నీ బీజేపీకి వెళ్లాయని.. కేటీఆర్ గుండెపై చేయి వేసుకొని ఈ విషయంపై క్లారిటీ ఇవ్వాలని సీతక్క డిమాండ్ చేశారు. లిక్కర్ స్కామ్‌లో కవిత అరెస్టు తరువాత తన ఇంటికి కేటీఆర్ వచ్చారని రాజ్యసభ ఎంపీ సీఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కవితను విడుదల చేస్తే బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానన్నారని సీఎం రమేష్ మీడియాతో చెప్పారు. తన వల్లే కేటీఆర్ గెలిచారని రమేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ గురించి చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయని తనకు సంస్కారం అడ్డువస్తుందన్నారు. కవిత అరెస్ట్ తర్వాత నువ్వే నా ఇంటికి వచ్చావు. బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తానని అప్పుడే చెప్పావు. కవితను విడుదల చేస్తే బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానని నువ్వు చెప్పిన విషయం మరిచిపోయావా? అని ప్రశ్నించారు. అలాగే, 'నా వల్లే నువ్వు ఎన్నికల్లో గెలిచావు. కేవలం 300 ఓట్ల మెజారిటీతో గెలిచిన విషయం నీకు తెలుసు. నీ గురించి చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి, కానీ నా సంస్కారం అడ్డువస్తోందని సీఎం రమేష్ అన్నారు. ఈ క్రమంలో కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. సీఎం రమేష్ ఇంటికి వెళ్లిన విషయంపై కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతారనేది ఎంపీ రమేష్ మాటల్లో చూశాం.. ఎన్ని అబద్ధాలు చెప్పినా.. కొద్ది రోజుల్లో నిజం తెలుస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు.

# రాజాసింగ్ .. రా అంటే మళ్లీ వాలిపోతా

**బిజెపి నా సొంతిల్లు...కొన్నిపొరపాట్లు జరిగాయి**

**గోషామహల్‌కుఉప ఎన్నిక రానేరాదు**

**ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు**



**హైదరాబాద్,జూలై29 :** గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనను బీజేపీ ఎమ్మెల్యే అని చెప్పొచ్చని, గోషామహల్‌కు మూడేళ్లు తానే ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. కొన్ని తాను తప్పులు చేశానని, సోషల్ మీడియా మరికొన్ని తప్పుడు ప్రచారం చేసిందన్నారు. తమ పార్టీలో మిత్రులు, శత్రువులు ఉంటారని చెప్పారు. మీడియాకు రాజా సింగ్ లీక్‌లు ఇస్తున్నారని మా వాళ్లే కొందరు ఢిల్లీకి పిర్యాదు చేశారని తెలిపారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదన్నారు. బీజేపీ పార్టీకి మాత్రమే రాజీనామా చేశానని, ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదని స్పష్టం చేశారు. బీజేపీ తన ఇల్లు అని, రాజా సింగ్ రా అంటే వెంటనే పార్టీలోకి వెళ్లిపోతాను అని రాజా సింగ్ చెప్పారు. పెన్ డ్రైవ్‌లో నా మీద ఫిర్యాదులు పంపించారు. పిర్యాదులు, సోషల్ మీడియా వార్తలతోనా రాజీనామాను పెద్దలు ఆమోదించారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదు. నేను పార్టీకి రాజీనామా చేశాను, ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడ ఉప ఎన్నిక జరగకుండా ఇక్కడ ఎలా జరుగుతుంది. ఉప ఎన్నిక వస్తుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పాత బట్టలు ఐరన్ చేసుకొని తిరుగుతున్నారు. కొందరు మా పార్టీ వాళ్లు కూడా తిరుగుతున్నారు. మూడేళ్లు ఎమ్మెల్యేను నేనే. మా పెద్దవాళ్లు పిలిస్తే ఢిల్లీ వెళ్లి మాట్లాడుతాను. అన్ని విషయాలు పార్టీకి చెబుతాను. చాలా మంది పార్టీనీ ఎందుకు విడిచి వెళ్లరు, ఇతర పార్టీల నుండి వచ్చిన వారు అవమానాలు ఎందుకు భరిస్తున్నారు.. ఇవన్నీ చెబుతాను. ఇవాళ లేకపోతే రేపు అయినా పిలుస్తారు అని అనుకుంటున్నా' అని ఎమ్మెల్యే రాజా సింగ్ తెలిపారు. నేను బీజేపీ హై కమాండ్‌ను కలిసేందుకు ప్రయత్నం చేస్తున్నాను. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మా అధిష్టానం పిలుస్తుందనే నమ్మకం ఉంది. వేరే పార్టీలో ఉండలేను, ఆ పార్టీలకి నేను మ్యాచ్ కాను. బీజేపీ నా ఇల్లు, రాజా సింగ్ రా అంటే వెంటనే పార్టీ లోకి వెళ్లిపోతాను. నా వెనుక ఎవరు లేరు. గతం లో 14 నెలలు బీజేపీ నుండి సస్పెండ్ అయ్యాను. నా శత్రువులు పార్టీలో ఉన్నారు, ఇతర పార్టీలో కూడా ఉన్నారు. నేను ఏ పార్టీలోకి వెళ్లినా ఆ పార్టీకి నష్టమే. టీ-డీపీ, శివసేన, జనసేన ఈ మూడు పార్టీలు మా అలియన్స్ పార్టీలే. ధర్మ ప్రచారం, నియోజకవర్గం ప్రజలే ఈ రెండే నా ముందున్న అంశాలు. నా లాంటి వాళ్ళు వస్తారు పోతారు, బీజేపీ ఉండాలి. తెలంగాణలో ఉన్న వారికి ఇవాళ కాకున్న రేపు అయినా బుద్ధి వస్తుంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది' అని ఎమ్మెల్యే రాజా సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..
4 హైదరాబాద్ బుధవారం 30 జులై 2025

# ఆపరేషన్ సిందూర్‌పై సందేహాలా

మొదటి పేజీ తరువాయి

వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. ఉగ్రవాదుల నుంచి కొన్ని పాక్ వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నామని అమిత్‌షా క్లారిటీ ఇచ్చారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. పహల్గాం ప్రతీకారాన్ని ధృవీకరించారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని మట్టుబెట్టినట్లు వెల్లడించారు. పహల్గాంలో పర్యాటకులను హత్య చేశారు. టూరిస్టులను ఉగ్రవాదులు అతికిరాతకంగా హత్య చేశారు. కుటుంబ సభ్యులు ముందే కాల్చి చంపారు. ఈనెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా ఉగ్రవాదుల కదలికలను గుర్తించాం. ఆపరేషన్ మహాదేవ్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రదాడి జరిగిన రోజునే జమ్ము భద్రతపై సమీక్షించాం. ఉగ్రవాదులను ఆశ్రయం ఇచ్చిన వారిని కూడా అరెస్ట్ చేశాం. ఉగ్రశిబిరాలను మట్టిలో కలిపేశాం. ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, జమ్ము పోలీసులకు అభినందనలు' అని అమిత్‌షా తెలిపారు. ఉగ్రవాదుల్ని హతమార్చాం అంటే విపక్షాలు సంతోషిస్తాయను కున్నానని, కానీ సందేహాలు వ్యక్తం చేస్తున్నారంటూ షా వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ సమీపంలో ఉన్న హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్టు నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో గడిచిన నెలరోజులుగా ఆ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. లష్కరే, జైషే ఉగ్రవాదుల కదలికల కోసం గడిచిన 14 రోజులుగా మరింత ముమ్మరంగా నిఘాను పెంచాయి. ఈ క్రమంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో రెండు రోజుల కిందట అనుమానస్పద కమ్యూనికేషన్లను భారత సైన్యం పసిగట్టింది. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. అమాయక పౌరులపై దాడులు చేస్తే మా ప్రతి స్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరించారు.



విపక్ష ఎంపిల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. పహల్గాం దాడి బాధితులను కలిసి వారి బాధలు తెలుసుకున్నామని, పహల్గాం దాడి ఘటనను వెంటనే ఎన్ఐఎకు అప్పగించామని వివరించారు. ఉగ్రవాదులు పాక్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, ఉగ్రవాదుల నుంచి పాక్‌లో తయారైన పత్రాలు, చాక్లెట్లు- స్వాధీనం చేసుకున్నామని, కేంద్ర హోంశాఖ మంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం తగదని చురకలంటించారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు గమనించి కాంగ్రెస్ నేతలు మాట్లాడాలని సూచించారు. ఆపరేషన్ సింధూర్‌పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరంగా చెప్పారని, పహల్గాం తీవ్రవాదుల దాడిలో 26 మంది మృతి చెందారని, మృతుల్లో నేపాల్ వ్యక్తి కూడా ఉన్నారని తెలియజేశారు. పహల్గాం దాడి కేవలం పర్యాటకులపై కాదు అని, దేశంపై దాడి పరిగణించాలని, పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని, ఆనాడు 140 కోట్ల మంది ప్రజల గుండెచప్పుడును ప్రధాని మోడీ వివరించారని అమిత్ షా గుర్తు చేశారు. పాక్‌పై దాడులు చేసేందుకు భద్రతాబలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, మే 7న ఆపరేషన్ సింధూర్ చేపట్టామని, 9న ఉగ్ర శిబిరాలు ధ్వంసం చేశామని, మన భద్రతా దళాల దాడుల్లో ఒక్క పాక్ పౌరుడు కూడా మరణించలేదన్నారు. పాక్‌లో వందల కిలో మీటర్ల లోపలికి వెళ్లి ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భద్రతా దళాల దాడుల్లో పలువురు ఉగ్రవాద నేతలు కూడా హతమయ్యారని వివరించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పామని, పాకిస్థాన్ దాడుల్లో ఇక్కడి గురుద్వారా, దేవాలయం ధ్వంసమయ్యాయని హోంశాఖ మంత్రి తెలియజేశారు.

## సంపాదకీయం




# పులుల సంరక్షణతోనే జీవ వైవిధ్యం!

దేశంలో పర్యావరణంపై ఆసక్తి, శ్రద్ధ లేకుండా పోతోంది. మానవజాతి పెరుగుతున్నా కొద్దీ పక్కనున్న ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. అడవులను నరికివేస్తూనే.. అడవుల్లోని జంతుజాలాన్ని కూడా ఉనికి లేకుండా చేస్తున్నారు. దీంతో ఇప్పటికే అనేక జంతుజాతులు నశించాయి. మనం బతికితే చాలు.. మిగతా ఏమయితే ఏమిటన్న ధోరణి ప్రబలింది. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జులై రోజున 'అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే' పాటించడం ఆనవాయితీగా మారింది. 2010 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. 2025 అంతర్జాతీయపులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ఇటీవల ఆదిలాబాద్ కవ్వాల్ రక్షణకు జివో 49ని తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. కానీ, అందరూ ఒక్కటై దానిని అమలు చేయకుండా పక్కన పెట్టేయించారు. ఇది అమలు చేయడం ద్వారా పులుల సంరక్షణకు ప్రభుత్వం పూనుకుంది. కానీ గిరిజనుల జీవనానికి ఇది అడ్డంకిగా మారిందన్న ఆందోళనతో పులుల రిజర్వ్ ఫారెస్ట్ పక్కకు పోయింది. జీవవైవిధ్యం కాపాడటంలో పులులదే కీలక పాత్ర. వాటికి తెలియకుండానే అడవిని రక్షిస్తుంటాయి. మొక్కలను తినే జీవ జాతులను పులులు చంపి తినకపోతే అడవి అనేదే మిగలదు. అంటే.. సాధు జంతువులను వేటాడుతూ.. పులులు ఎకో సిస్టమ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి. అయితే రానురాను అడువులు ధ్వంసం అవుతుండటం వల్ల వీటి సంఖ్య తగ్గిపోతోంది. అవి మనుగడ సాగించేందుకు అవసరమైన అనుకూల వాతావరణం ఉండటం లేదు. క్రమంగా ఇవి అంతరించి పోయే ప్రమాదముందని గుర్తించిన ప్రపంచ దేశాలు, ఏటా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టు-పక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి ఉండాలి. అందుకే ఈ లెక్కన ఇప్పుడున్న పరిస్థితుల్లో పులులు. మనుగడ సాగించాలంటే.. ఒక్కో పులికి 25 వేల ఎకరాల అడవిని కాపాడుకోవాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. ప్రస్తుతం 93 శాతం పులులు కేవలం అడవుల నరికివేత వల్ల అంతరించిపోతున్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం కేవలం ఆరు జాతుల పులులు మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. 2014 వరల్డ్ వైడ్ ఫండ్ లెక్కల ప్రకారం వందేళ్ల క్రితం సుమారు లక్ష పులులు ఉండేవి. కాని ఇప్పుడు వాటి సంఖ్య చాలా తగ్గిపోయిందని వరల్డ్ వైడ్ ఫండ్ ప్రతినిథులు చెబుతున్నారు. పులుల సంఖ్య పెరగడం ద్వారా ఎకో సిస్టమ్‌లో మంచి మార్పులు రావడమే కాకుండా, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. పులులు అంతరిపోవడానికి వేట, వాతావరణ మార్పులతోపాటు, పులులకు షెల్టర్ లేకపోవడం ముఖ్యమైన కారణాలు. కేవలం పులులు మాత్రమే కాదు.. ఇతర జీవులు కూడా మెల్లగా అంతరిస్తున్నాయి. కేవలం అడవుల్ని నరకడం వల్లనే దాదాపు 93 శాతం వాటి ఆవాసాల్ని కోల్పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. పులుల్ని, ఇతర జీవరాశులని సంరక్షించుకోవాలంటే.. అడవులు పెంచడం ఒక్కటే మార్గమని అర్థం అవుతోంది. అడవులు పెంచడం ద్వారా జంతువుల సంఖ్య పెరగడమే కాక పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బ తినకుండా ఉంటుంది. వాతావరణ మార్పులు కూడా జంతువులు అంతరించ డానికి కారణం కాబట్టి వాతావరణ మార్పులకు కారణమయ్యే ప్లాస్టిక్, కాలుష్యాన్ని కూడా తగ్గించాల్సిన అవసరం ఏర్పడింది. మనదేశంలో పులి జాతీయ జంతువు కాబట్టి కొంతవరకైనా పులుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ఉన్న నాలుగు జాతులు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని గత కొన్నేళ్ల నుంచి -టైగర్ ట్రాకర్స్ వ్యవస్థను బలపరిచారు. ప్రపంచం మొత్తం మీద ఉన్న పులుల సంఖ్యలో సగానికి పైగా మనదేశంలోనే ఉన్నాయి. పులులను కాపాడుకోవల్సిన అవసరాన్ని మనదేశం ఎప్పుడో గుర్తించింది. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించి, తర్వాతి ఏడాది నుంచే ప్రాజెక్ట్ -టైగర్ ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చినా వాటి అంతం ఆగడం లేదు. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు- చేశారు. పులుల సంరక్షణ గురించి ప్రజల్ని చైతన్యవంతం చేయడం కోసం ఇండియన్ రైల్వే.. టైగర్ ఎక్స్ ప్రెస్ పేరుతో టూరిస్ట్ రైలు సేవలను కూడా ప్రారంభించింది. ఇందులో బాంధవగడ నేషనల్ పార్క్, కన్హా నేషనల్ పార్కులో సఫారీకి తీసుకెళ్తారు.ప్రపంచ పులుల్లో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు- 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులులు నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తుండటంతో అవి మానవ ఆవాసాల్లోకి రావడం జరుగుతోంది.పులుల్లో చాలా అరుదైన జాతి రాయల్ బెంగాల్ -టైగర్.. దీన్ని పెద్ద పులి అంటారు. ఇది మన దేశం లో తప్ప ఇంకెక్కడా కనిపించదు. బెంగాల్ టైగర్ గాండ్రింపు సుమారు రెండు కిలోమీటర్ల వరకు వినిపిస్తుంది. ఇవి రోజుకు దాదాపు 21 కిలోల మాంసాన్ని తింటాయి. పులులు అడవిలో వాటి సరిహద్దులను అవే ఏర్పాటు- చేసుకుంటాయి. ఆ సరిహద్దులకు లోపల వున్న ప్రాంతమంతా వాటి సామ్రాజ్యమే. ఆ సరిహద్దులు దాటి ఏ ఇతర జంతువులు ప్రవేశించినా వాటికి మరణమే. ప్రతి రెండేళ్లకోసారి ఒక్కో ఆడ పులి రెండు నుంచి నాలుగు పిల్లల్ని పెడుతుంది. పులులు పుట్టిన 18 నెలల నుంచే వేటాడటం మొదలు పెడతాయి. ఇలా పులలను రక్షిస్తేనే అడవులు పెరుగుతాయి. జీవవైవిధ్యం పెరుగుతుందని గుర్తించాలి.

# బుల్లెట్‌కు ఫిరంగులతో సమాధానం చెప్తాం

- ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు
- ఉగ్రమూకలకు నిద్రలేని రాత్రులు మిగిల్చాం..
- ప్రధాని నరేంద్ర మోదీ



**ఢిల్లీ, జూలై 29:** ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన క్రూరమైన ఘటన దేశాన్ని హింసాకాండలోకి నెట్టడానికి చేసిన ప్రయత్నమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అమాయక ప్రజలను, మతం అడిగిన తర్వాత ఉగ్రవాదులు కాల్చి చంపిన విధానం, క్రూరత్వానికి పరాకాష్టగా అభివర్ణించారు. భారత్‌లో అల్లర్లను వ్యాప్తి చేయడానికి చేసిన కుట్ర అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని అన్నారు. 140 కోట్ల భారత ప్రజలు ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో విజయోత్సవాలు జరుపుకుంటోందని ఆయన లోక్‌సభలో వివరించారు. ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడిన మోదీ, తాము ఎప్పుడూ భారత ప్రజల పక్షాన నిలబడతామన్నారు. "ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు. అమెరికా ఉపాధ్యక్షుడు మే9న నాతో ఫోన్‌లో మాట్లాడారు. పాక్ భారీగా దాడి చేయబోతోందని అమెరికా ఉపాధ్యక్షుడు హెచ్చరించారు. పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పా. పాక్ ఎలాంటి దాడి చేసినా మేం చూసుకుంటామని వాన్స్‌కు నేను చెప్పాను. బుల్లెట్‌కు సమాధానం బుల్లెట్‌తోనే చెప్తామని జేడీ వాన్స్‌కు చెప్పాం. పాకిస్థాన్‌కు ఎవరు సహాయం చేసినా.. చూస్తూ ఊరుకునేది లేదని చెప్పాం. పాకిస్థాన్ మళ్లీ ఎలాంటి కుయుక్తులు చేసినా.. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది. పాక్ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా బదులిస్తాం" పేర్కొన్నారు.

# సైన్యం చేతులు కట్టేసి.. పాక్‌తో సయోధ్య

### ఉగ్రదాడులకు దీటుగా సమాధానం చెప్పడంలో విఫలం

### దమ్ముంటే ట్రంప్ వ్యాఖ్యలను ఖండించాలి

### ఆపరేషన్ సిందూర్ చర్చపై రాహుల్



**న్యూఢిల్లీ,జూలై29:** ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికుల చేతులు కట్టేశారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సాయుధ దళాలకు మద్దతుగా నిలిచే విషయంలో ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం కొరవడిందని విమర్శించారు. తాము యుద్ధం కోరుకోవడం లేదని పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వమే తెలియజేసిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్ 'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. పహల్గాం ఉగ్రదాడిని పాకిస్థాన్ కుట్రపన్నిన క్రూరమైన ఘటనగా పేర్కొన్నారు. సాయుధ దళాలను ఉపయోగించాలనుకుంటే.. బలమైన రాజకీయ సంకల్పం ఉండాలి. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. కానీ.. ఆపరేషన్ సిందూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సున్నితమైన వివరాలను దాయాదికి వెల్లడించారు. అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ ప్రారంభమైందని.. 1.35కు పాకిస్థాన్‌కు ఫోన్ చేసి సైనికేతర లక్ష్యాలను ఛేదించామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారన్నారు. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని దాయాదితో చెప్పామన్నారు. అంటే.. పాక్‌తో యుద్ధం చేసే ఆలోచన లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాహుల్ గాంధీ విమర్శించారు.పాక్ విజ్ఞప్తి మేరకు యుద్ధాన్ని ఆపామని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు.. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు 29 సార్లు చెప్పుకొన్నారు. ఇందిరా గాంధీలా ధైర్యం ఉంటే.. ట్రంప్ 'అబద్ధాలకోరు' అని, భారత్ యుద్ధవిమానాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని ప్రధాని మోదీ లోక్‌సభలో ప్రకటించాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'ఆపరేషన్ సిందూర్'కు ముందు అన్ని పార్టీలు ఏకతాటిపై నిలిచాయని, తాను పహల్గాం దాడి బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు- తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని రాహుల్ గాంధీ అన్నారు.హహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ అన్నారు. ఉగ్రదాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారని, భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేసారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు.



# నిమిష ఉరిశిక్ష రద్దు అవాస్తవం

### ఉరిశిక్ష రద్దయ్యిందన్న వార్తలను ఖండించిన కేంద్రం

**న్యూఢిల్లీ, జూలై 29:** కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దయ్యిందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. అవన్నీ అవాస్తవమని పేర్కొన్నాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదని మంగళవారం వెల్లడించాయి. నిమిష ఉరిశిక్షను రద్దు చేస్తూ యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటించింది. అక్కడ జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ఉరిశిక్షణ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీనిపై భారత విదేశాంగ శాఖ వర్గాలు తాజాగా స్పందించాయి. నిమిష మరణశిక్ష రద్దు చేశారంటూ కొంత మంది వ్యక్తులు నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. ఈ విషయంపై తమకు యెమెన్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి.యెమెన్ జాతీయుడు మహద్ హత్యకేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. మహద్‌తో కలిసి ఆమె వ్యాపారం చేసింది. అయితే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె తన పాస్‌పోర్టు కోసం అడిగింది. కానీ పాస్‌పోర్టు ఇచ్చేందుకు మహద్ నిరాకరించడంతో అతడికి మత్తుమందు ఇచ్చి తీసుకునేందుకు నిమిష ప్రయత్నించింది. అయితే డోస్ ఎక్కువ కావడంతో మహద్ మరణించాడు. దాంతో యెమెన్ పోలీసులు నిమిషను హత్య కేసులో అరెస్ట్ చేశారు. ఆమె ముందుగా స్థానిక కోర్టు మరణశిక్ష విధించింది. ఆ శిక్షను టాప్ కోర్టు సమర్థించింది. దాంతో ఈ నెల 16న నిమిషకు ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు ప్రకటించారు. నిమిషకు శిక్ష తప్పించేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నించిన భారత ప్రభుత్వం.. ఇక తాను చేసేదేమీ లేదని చేతులెత్తేసింది. జూలై 16న అమలు చేయాల్సిన మరణశిక్ష చివరి నిమిషంలో వాయిదా పడింది.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..




# దిగు దిగు దిగు నాగా.. దిగురా సుందర నాగా!

- కోరుట్లలో ఘనంగా 'నాగుల పంచమి' వేడుకలు
- ఉదయం నుంచే 'పుట్టలో పాలు' పోసేందుకు బారులు తీరిన మహిళలు
- కిటకిటలాడింది ఆలయాలు



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల..కోరుట్ల మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం 'నాగుల పంచమి' వేడుకలు ఘనంగా జరిగాయి. కోరుట్ల పట్టణం లోని అతి పురాతనమైన శ్రీ మహాదేవ స్వామి ఆలయం.. నగరేశ్వరాలయం.. పెద్దమ్మ ఆలయంతోపాటు నాగులపేట గ్రామంలోని ప్రసిద్ధి చెందిన 'నాగులమ్మ ఆలయం.. ఇతర గ్రామాల్లోని పాముల పుట్టల్లో మహిళలు పెద్దసంఖ్యలో బారులు తీరి పాలుపోసి మొక్కులు తీర్చుకున్నారు.వెండి నాగులను పుట్టలో జారవిడిచి నాగేంద్రా.. మా కుటుంబాలను కాపాడుమని వేడుకున్నారు.జోన్నప్యాలాలను పుట్ట మీద చల్లి..పుట్ట మీద నుంచి ఏరుకుని ఇంటికి తెచ్చుకుని కుటుంబ సభ్యులకు తినిపించారు.నెలవెంక రోజు 'నింద'లకు గురికాకుండా ఉండాలనే 'నాగారాధన' చేశారు.అనంతరం మిగిలిన పాలతో ఇంటివద్ద మగవారి కళ్లు తుడిచి 'పాము భయం' పోగొట్టేందుకు పురాతన సంప్రదాయాన్ని అనుసరించారు. తర్వాత మహిళలు ఆలయాల్లో పెట్టిన నైవేద్యాలను ప్రసాదంగా స్వీకరించారు. కాగా.. మహిళలు.. యువతులు.. పిల్లలతో ఆలయాలు.. పాముల పుట్టలో వద్ద వాతావరణం చూడముచ్చటైన సందడి నెలకొంది.

## ఆలయాలను సందర్శించిన రాజకీయ పెద్దలు

నాగుల పంచమి వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ పెద్దలు హాజరై పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.తొలుత కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మహాదేవ స్వామి ఆలయం లో పుట్టలో పాలుపోసారు.అనంతరం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



జువ్వాడి నర్సింగరావు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధ్యక్షులు పిట్టల నరేష్ మరియు ఆలయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో గరుడ పంచమి

మరోవైపు అయిలాపూర్ రోడ్డులో గల పెద్దమ్మతల్లి దేవాలయంలో 'నాగుల- గరుడ పంచమి' వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 5000 మంది భక్తులు పాల్గొని అమ్మవారిని స్మరించుకున్నారు.అదేవిధంగా..ప్రసిద్ధి చెందిన 'నాగులమ్మ ఆలయం'లో మహిళలు పెద్దసంఖ్యలో హాజరై పుట్టలో పాలు పోసి..ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు.













# మనాలలో పోటెత్తిన మహిళలు, భక్తులు..



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి (కోక్కుల వంశీ):** నాగ పంచమిని మంగళవారం రుద్రంగి మండల వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. ప్రధాన ఆలయాలన్నీ మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి. రుద్రంగి మండలకేంద్రంలోని వేంకటేశ్వర ఆలయం, శివాలయం, అయ్యప్ప దేవాలయం తదితర ఆలయాల వద్ద నాగుల చవితి వేడుకలు జరిగాయి. రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో తెల్లవారుజామునే మహిళలు పుట్టల వద్దకు చేరుకుని పసుపు, కుంకులు వేసి పుట్టలో పాలు పోసి, నైవేద్యాన్ని సమర్పించి పుట్టలో పాలు పోసి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి మహిళలు, భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తుల సందడి కనిపించింది. చిన్నారులు సైతం పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు.





నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# వీడెక్కడి మొగుడండీ!

## భార్యా, పిల్లలను వదిలేసి 'ట్రాన్స్‌జెండర్'తో సహజీవనం

## భార్య ఆత్మహత్యాయత్నం

### అల్లుడు, ట్రాన్స్‌జెండర్ కలిసి ఉన్న గదికి తాళం వేసిన అత్త

### పోలీసుల ఎంట్రీ.. ఠాణాకు 'సహజీవన జంట' తరలింపు

### జగిత్యాలలో విచిత్ర ఘటన

నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య)

**పదేళ్లుగా.. మంచి భార్య.. ముద్దొచ్చే ఇద్దరు మగ పిల్లలతో అన్యోన్యంగా సాగుతున్న సంసారంలోకి అనూహ్యంగా ఓ ట్రాన్స్‌జెండర్ ఎంట్రీ ఇచ్చింది. ఆ ఎంట్రీ ఆ కుటుంబాన్నే చిన్నాభిన్నం చేసింది. భార్యకు భర్తని.. పిల్లలకు తండ్రిని దూరం చేసింది. ఆ ట్రాన్స్‌జెండర్ మోజులో పడి తనను.. తన పిల్లలను పట్టించుకోకపోవడంతో భార్య ఆత్మహత్యాయత్నం చేసింది. భార్య ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ ఆ భర్త మనసు కరగలేదు. కనీసం చూసేందుకు సైతం రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అతడిపై ఆగ్రహంతో రగిలిపోయారు. ట్రాన్స్‌జెండర్‌తో కలిసి ఉండగా, అతడిని 'రెడ్ హ్యాండెడ్'గా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఆశ్చర్యకర ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఎప్పుడు ఇలాంటి ఘటన జరగలేదని స్థానికులు ముక్కుపై వేలు వేసుకుంటున్నారు.!**





## 9 నెలల క్రితం ఓ సంచలనం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలానికి చెందిన శ్రీనివాస్ అనే యువకుడు, మల్యాల మండలం మ్యాడంపల్లికి చెందిన ట్రాన్స్‌జెండర్ కరుణాంజలిని ప్రేమంచి పెళ్లి చేసుకున్నాడు. పెద్దలను ఒప్పించటంతో లక్ష్మీపూర్ శివాలయం వేదికగా వేద మంత్రాల సాక్షిగా ఇద్దరు ఒక్కటయ్యారు. వీరి పెళ్లికి బంధుమిత్రులతోపాటు ట్రాన్స్‌జెండర్స్ పెద్ద సంఖ్యలో హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. ప్రేమ గుడ్డిది.. ఎంతటికైనా తెగిస్తుంది. అచ్చం అలానే ఉంది జగిత్యాల జిల్లాలో ఓ యువకుడి ప్రేమకథ. ట్రాన్స్‌జెండర్‌ను ప్రేమించి పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నాడు. మూడు ముళ్ల బంధంతో ఏడు అడుగులు నడిచి ఆలుమగలుగా మారి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. మూడుముళ్ల బంధంతో ఏడు అడుగులు నడిచి ఆలుమగలుగా మారి నూతన జీవితంలోకి అడుగుపెట్టారు.

### సమాజం నుంచి ఈ విష సంస్కృతిని వెలివేయాలి

కాగా.. మొన్న ఆ సంఘటన.. ఇప్పుడు ఈ సంఘటనతో జనాలు ఆశ్చర్యపోతూ ఈ సమాజం ఎటు పోతుందన్న చర్చనడుస్తోంది. ఈ మధ్యలో ఇలాంటి ఘటనలు వరుసగా చోటు చేసుకుంటూ సభ్యసమాజాన్ని తల దించుకునేలా చేస్తున్నాయి. ఒక జంట గొల్లపెల్లిలో ప్రేమించి పెళ్లి చేసుకోవడం ఏంటీ? ఇప్పుడు బంగారం లాంటి ఇద్దరు మగ పిల్లలను పెట్టుకుని ఈ పాడు పనులేంటని స్థానికులు రాజశేఖర్‌పై మండిపడుతున్నారు. ఇలా చేస్తే కట్టుకున్న భార్య, పిల్లల పరిస్థితి ఏంటని నిలదీస్తున్నారు. కనీసం భార్య ఆసుపత్రిలో ఉంటే కూడా చూడటానికి రాని భర్తపై అందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏలాగైనా వారి కాపురం నిలబెట్టేలా అతనికి కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసులను కోరుతున్నారు. వివాహమై ఉండి సహజీవనం చేస్తున్న వ్యక్తికి గట్టిగా బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





### గింత అన్యాయం యాడన్న ఉంటదా!?

"నా బిడ్డకు పెళ్లయి 11 సంవత్సరాలు అవుతుంది. మా అల్లుడి పేరు రాజశేఖర్. ఇప్పుడు ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రస్తుతం ట్రాన్స్‌జెండర్‌ను పట్టుకుని ఇక్కడికి వచ్చాడు. పెళ్లి చేసుకున్నట్లు చెబుతున్నాడు. నా బిడ్డ పరిస్థితి ఏంటి? ఇది తెలిసి నా కూతురు పురుగుల మందు తాగింది. ట్రాన్స్‌జెండర్‌ను పెళ్లి చేసుకున్న.. నా బిడ్డకు విడాకులు ఇస్తా.. అని అంటున్నడు. కనీసం ఆసుపత్రిలో ఉన్న నా బిడ్డను చూడడానికి కూడా రాలేదు"

-లాస్య తల్లి



### 2014లో ఘనంగా పెళ్లి..

జగిత్యాలలో ఓ ట్రాన్స్‌జెండర్ మోజులో పడి ఓ వ్యక్తి తాళి కట్టిన భార్యను.. రక్తం పంచుకుని పుట్టిన ఇద్దరు పిల్లలను వదిలేసి, 'సహజీవనం' చేస్తున్న ఘటన అందరినీ షాక్‌కు గురిచేసింది. జగిత్యాల పట్టణానికి చెందిన బింగి రాజశేఖర్‌కు సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన లాస్యతో 2014లో వివాహమైంది. వీరికి ప్రస్తుతం ఇద్దరు కుమారులు. ఇటీవలి కాలంలో రాజశేఖర్ హైదరాబాద్‌కు చెందిన 'దీపూకు అనే ట్రాన్స్‌జెండర్‌తో సన్నిహిత సంబంధం ఏర్పరచుకున్నాడు. ఆ బంధం 'వివాహేతర సంబంధానికే' దారితీసింది. భార్య లాస్యను వదిలిపెట్టి దీపూతో హైదరాబాద్‌లోనే నివాసం ఉంటున్నాడు.



### భార్య ఆత్మహత్యాయత్నం

తన భర్త తన వద్దకు రాకుండా ట్రాన్స్‌జెండర్‌తో సహజీవనం చేస్తున్నాడన్న విషయం తెలుసుకున్న లాస్య తీవ్ర మనస్థాపానికి గురైంది. మానసికంగా తట్టుకోలేక ఆత్మహత్యయత్నం చేసింది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె జగిత్యాలలోని ఓ ప్రైవేట్ హస్పిటల్‌లో చావుబతుకుల మధ్య చికిత్స పొందుతోంది. లాస్య ఆసుపత్రిలో ఉన్నప్పటికీ రాజశేఖర్ కనీసం ఆమెను చూసేందుకు రాకపోవడంతో ఆందోళనకు గురైన అత్త-మామలు అతడి కోసం వెతకడం ప్రారంభించారు. మంగళవారం జగిత్యాలలో అతని ఇంట్లోనే ట్రాన్స్‌జెండర్ దీపూతో కలిసి ఉన్నాడని తెలుసుకున్నారు. వారు ఇద్దరు ఇంట్లో ఉండగానే తాళం వేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు రాజశేఖర్, ట్రాన్స్‌జెండర్ దీపూను స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు.

ప్రజా నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 30 జూలై 2025 హైదరాబాద్


# 95 ఏళ్ల రికార్డుపై కన్నేసిన శుభమన్ గిల్




భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో భారత యువ సంచలనం శుభమన్ గిల్ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో 8 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 722 పరుగులు సాధించి ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక్కడితో ఆగకుండా ఇప్పుడు 95 ఏళ్ల నాటి డాన్ బ్రాడ్‌మాన్ అజేయ టెస్ట్ రికార్డును బద్దలు కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. సిరీస్‌లోని చివరి టెస్టులో రెండు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడితే, క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యం కాని ఘనతను గిల్ సాధించగలడు. అంటే, ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా డాన్ బ్రాడ్‌మాన్‌ను వెనక్కి నెట్టి చరిత్ర సృష్టిస్తాడు. ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో శుభమన్ గిల్ ఒకసారి కాదు, ఏకంగా నాలుగు సార్లు డాన్ బ్రాడ్‌మాన్‌ను అధిగమించే అవకాశం ఉంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక సిరీస్‌లో అత్యధిక పరుగులు (974) సాధించిన రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన దిగ్గజ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మాన్ పేరిట ఉంది. ఈ రికార్డును ఆయన 1930లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో నెలకొల్పారు. ఇప్పుడు శుభమన్ గిల్ ఈ 95 ఏళ్ల పాత రికార్డును బద్దలు కొట్టడానికి కేవలం 253 పరుగులు దూరంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రస్తుత సిరీస్ చివరి టెస్ట్‌లో గిల్ ఈ అద్భుతాన్ని చేయగలడు. ఒకవేళ శుభమన్ గిల్ ఈ రికార్డును సాధిస్తే, ఓవల్ టెస్ట్‌లో అతను మొత్తం 4 సార్లు డాన్ బ్రాడ్‌మాన్ రికార్డులను బద్దలు కొట్టినట్లు అవుతుంది. ఒక టెస్ట్ సిరీస్‌లో బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక పరుగులు 974. ఇది డాన్ బ్రాడ్‌మాన్ పేరుతో ఉంది. అయితే, గిల్ ఈ రికార్డును చేరుకోవడానికి ముందు, డాన్ బ్రాడ్‌మాన్ సృష్టించిన మరో మూడు పరుగుల రికార్డులను కూడా దాటాల్సి ఉంటుంది. డాన్ బ్రాడ్‌మాన్ 1934లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో 758 పరుగులు సాధించారు. ఆ తర్వాత, 1931-32లో సౌత్ ఆఫ్రికా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చినప్పుడు డాన్ బ్రాడ్‌మాన్ 806 పరుగులు చేశారు. మళ్ళీ 1936-37లో ఇంగ్లాండ్ జట్టు యాషెస్ కోసం ఆస్ట్రేలియాకు వచ్చినప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ ఆ సిరీస్‌లోని 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో 810 పరుగులు చేశారు. శుభమన్ గిల్ టార్గెట్ డాన్ బ్రాడ్‌మాన్ 974 పరుగుల రికార్డును ఛేదించడమే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు కూడా అతడు అలా చేయాలని ఆశిస్తున్నారు. అయితే, గిల్ ఆ మార్కును అందుకుంటున్నప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ గతంలో సృష్టించిన మరో 3 రికార్డులను కూడా బద్దలు కొట్టబోతున్నాడని అర్థం. అంటే, ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో గిల్ కేవలం 2 ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, బ్రాడ్‌మాన్ పరుగుల రికార్డులను 4 సార్లు బద్దలు కొట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో శుభమన్ గిల్ 4 టెస్టుల 8 ఇన్నింగ్స్‌లలో 90.25 సగటుతో 722 పరుగులు సాధించాడు. ఇందులో 4 సెంచరీలు కూడా ఉన్నాయి. అతని మిగిలిన ఇన్నింగ్స్‌లు కూడా అదే దూకుడుతో ఉంటే, బ్రాడ్‌మాన్ ప్రపంచ రికార్డు అయిన 974 పరుగుల మార్కును మరింత దగ్గరవుతాడు. అయినప్పటికీ, ఇంకా అవకాశం ఉంది. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగుల రేసులో తన కంటే 4 సార్లు ముందున్న బ్రాడ్‌మాన్‌ను గిల్ ఎన్నిసార్లు అధిగమిస్తాడో చూడాలి. ఒకటి, రెండు, మూడు లేదా మొత్తం 4 సార్లు అలా చేసి 95 ఏళ్ల ప్రపంచ రికార్డును బద్దలు కొడతాడా అనేది ఆసక్తికరంగా మారింది.

# టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న జడేజా

రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి. ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు.




ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు. 2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు. ఈ సమయంలో ఆయన 11 సార్లు అర్ధ సెంచరీకి పైగా స్కోర్లు సాధించాడు (2 సెంచరీలు కూడా ఉన్నాయి). అలాగే, 2 సార్లు ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి అద్భుతం చేశాడు. గాయం నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రవీంద్ర జడేజాను టెస్ట్ క్రికెట్‌లో ఆపడం కష్టంగా మారింది. అతని బ్యాటింగ్ సగటు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్, బాబర్ అజామ్, మార్నస్ లబుషేన్, కేఎల్ రాహుల్, బెన్ స్టోక్స్ వంటి గొప్ప ఆటగాళ్ల కంటే మెరుగ్గా ఉంది. అలాగే, అతని బౌలింగ్ సగటు కూడా మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, మార్క్ వుడ్, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ వంటి బౌలర్ల కంటే తక్కువగా ఉంది.



# పిచ్ క్యూరేటర్‌తో కోచ్ వాగ్వాదం

టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, లండన్‌లోని ఓవల్ స్టేడియం పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. 'కేవలం ఇక్కడ నువ్వు ఓ మైదాన సిబ్బంది మాత్రమే. టీమ్ఇండియాకు నువ్వేం చెప్పాల్సిన అవసరం లేదు. ఏం చేయాలో మాకు తెలుసు. కావాలంటే మీ అధికారులకు ఫిర్యాదు చేస్కో' అంటూ గంభీర్ అతడిని తీవ్రంగా హెచ్చరించినట్లు వీడియోలో కనిపిస్తోంది. అయితే, వారిద్దరి మధ్య వాగ్వాదానికి గల కారణం మాత్రం స్పష్టంగా తెలియలేదు. తెండూల్కర్ - అండర్సన్ ట్రోఫీలో భాగంగా టీమ్ఇండియా, ఇంగ్లాండ్‌ల మధ్య జులై 31 నుంచి చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా జరగనుంది. ఈ క్రమంలోనే ట్రెయినింగ్ సెషన్‌లో భాగంగా జట్టు ఆటగాళ్లతో గంభీర్ నెట్స్‌లో సాధన చేయిస్తున్నాడు. ఇంతలో క్యూరేటర్? లీ ఫోర్టిస్ అక్కడికి చేరుకొని ఏదో విషయం చెప్పాడు. ఇదే వారిద్దరి మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. మాటామాటా పెరగడంతో భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కలగజేసుకొని క్యూరేటర్ లీ ఫోర్టిస్?ను కాస్త దూరంగా తీసుకుకొని వెళ్లిపోయినా, వారిద్దరి మధ్య వాగ్వాదం కాసేపు కొనసాగింది. కాగా, ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్? మీడియాలో వైరల్‌గా మారింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉండగా, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీంతో చివరి టెస్టులో విజయం సాధించి సిరీస్‌ను డ్రాగా ముగించాలని భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అంతకుముందు లండన్?లోని భారత హైకమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో టీమ్?ఇండియా కోచ్ గంభీర్, క్రికెటర్లు, ప్రవాస భారతీయులు, భారత సంతతికి చెందిన బ్రిటన్ ఎంపీలు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో మాట్లాడిన గంభీర్ ఇప్పటికే టెస్టు సిరీస్?లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్?పై ఆఖరి మ్యాచ్?లో గెలిచి సిరీస్?ను సమం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశాడు"భారత్- ఇంగ్లాండ్ మధ్య చరిత్ర ఉంది. అందుకే ఇంగ్లాండ్?లో భారత్ జట్టు పర్యటించినప్పుడు ఎల్లప్పుడూ సవాల్?గా ఉంటుంది. మేము యూకే పర్యటించినప్పుడల్లా మంచి మద్దతు లభిస్తుంది. ఈ గౌరవాన్ని ఎప్పటికీ మర్చిపోం. ఈ పర్యటనలోని ప్రతి అంశాన్ని గుర్తుంచుకుంటాం. దేనినీ తేలికగా తీసుకోం. గత ఐదు వారాలు రెండు దేశాలకు ఉత్తేజమైన క్షణాలు. ఈ సిరీస్?లోని క్రికెట్ క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. కాగా, భారత్‌తో నాలుగో టెస్టులో చివరి రోజు మాండేటరీ ఓవర్లు ఆరంభం కావడానికి ముందు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ డ్రా కోసం ప్రతిపాదించినా భారత బ్యాటర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అంగీకరించలేదు. దీంతో ఇంగ్లిష్ ఆటగాళ్లు భారత బ్యాటర్లతో అమర్యాదకరంగా వ్యవహరించడం పెద్ద చర్చకే దారి తీసింది.

# అద్భుతమైన స్ఫూర్తిని ప్రదర్శించింది

## 64 ఏళ్ల వయస్సులో అరంగేట్రం..




క్రికెట్ స్ఫూర్తికి, పట్టుదలకు నిదర్శనంగా 64 ఏళ్ల జోవన్నా చైల్డ్ టీ20ఐ మ్యాచ్‌లో అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించింది. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద వయసులో అరంగేట్రం చేసిన క్రీడాకారిణిగా నిలిచిన ఆమె, తన ఆటతో కాకుండా, తన అంకితభావంతో అందరి దృష్టిని ఆకర్షించింది. నార్వేతో పోర్చుగల్ ఆడిన మొత్తం టీ20%×% సిరీస్‌లో చైల్డ్ పాల్గొని, తన అద్భుతమైన స్ఫూర్తిని ప్రదర్శించింది. ఏప్రిల్ 7న అల్బెర్గారియాలో జరిగిన తన తొలి మ్యాచ్‌లో పోర్చుగల్‌కు ప్రాతినిధ్యం వహించిన జోవన్నా, ఫాక్లాండ్ దీవులకు చెందిన ఆండ్రూ బ్రౌన్లీ, కేమన్ దీవులకు చెందిన మాల్లీ మూర్ రికార్డులను అధిగమించింది. అయితే, జిబ్రాల్టర్‌కు చెందిన సాలీ బార్టన్ (66 ఏళ్ల 334 రోజులు) తర్వాత ఆమె రెండో స్థానంలో నిలిచింది. కేవలం 2 పరుగులు మాత్రమే చేసి అవుటైనప్పటికీ, ఆమె నిరాడంబరమైన ప్రదర్శన ఇచ్చినప్పటికీ, పోర్చుగల్ సిరీస్ విజయంలో ఆమె భాగస్వామ్యం ఎంతో కీలకం. 15 ఏళ్ల ఇష్మీత్ చీమా, 16 ఏళ్ల మరియం వసీం వంటి యువ క్రీడాకారిణులతో కలిసి చైల్డ్ ఆడటం, క్రికెట్ సమగ్ర స్వభావాన్ని, వయస్సుతో సంబంధం లేకుండా అవకాశాలను అందిస్తుందని నిరూపించింది. ఆమె ప్రదర్శన రికార్డులను బద్దలు కొట్టకపోయినా, అడ్డంకులను బద్దలు కొట్టింది. ఆమె ధైర్యసాహసాలకు సోషల్ మీడియాలో విస్తృత ప్రశంసలు దక్కాయి. జోవన్నా చైల్డ్ క్రికెట్ అరంగేట్రం కేవలం స్కోర్‌షీట్‌ను మించిందిబీ ఇది ఆట పట్ల ఆమెకున్న మక్కువకు నిదర్శనం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహిక క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చే గొప్ప కథ. వయసు కేవలం ఒక సంఖ్య అని, స్ఫూర్తి, ప్రేమ తగ్గనంత కాలం జీవితంలోని ఏ దశలోనైనా మైలురాళ్లను చేరుకోవచ్చని ఆమె నిరూపించింది.

# భారత మహిళా చెస్‌లో నూతన అధ్యాయం

జార్జియాలోని బటూమిలో జరిగిన ఫిడే ప్రపంచ కప్ 2025 ఫైనల్స్‌లో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ భారత చెస్ చరిత్రలో అద్భుతమైన అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రాత్మక విజయంతో కేవలం ఒక టైటిల్ గెలవడమే కాకుండా.. భారత మహిళా చెస్‌కు సరికొత్త దిశానిర్దేశం చేసింది. దివ్య సాధించిన ఈ విజయం మహిళా చెస్ రంగంలో మరింత మంది యువ ప్రతిభావంతులకు స్ఫూర్తినిస్తుందని గ్రాండ్ మాస్టర్ ఆర్బీ రమేష్ అభిప్రాయపడ్డారు. దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 టైబ్రేకర్స్‌లో దిగ్గజ క్రీడాకారిణి కోనేరు హంపిని ఓడించి, ఈ టైటిల్‌ను గెలిచిన మొదటి భారతీయురాలిగా నిలిచింది. అంతే కాదు ఆమె దేశానికి 88వ గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించింది. ఈ ఘనత సాధించిన నాలుగో భారతీయ మహిళగా (కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్. వైశాలి తర్వాత) ఆమె చరిత్ర సృష్టించింది. ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ పూర్తిగా భారతీయ క్రీడాకారిణుల మధ్య జరిగింది. ఇది భారతీయ చెస్ క్వీన్ కోనేరు హంపి, నాగ్‌పూర్ నుంచి వచ్చిన యువ ఛాలెంజర్ దివ్య దేశ్‌ముఖ్ మధ్య జరిగింది. రాపిడ్ గేమ్స్‌లో ఒక డ్రా కాగా.. రెండో గేమ్‌లో దివ్య నల్లపావులతో అద్భుత విజయాన్ని సాధించింది. వరల్డ్ నంబర్ 5, ప్రస్తుత వరల్డ్ రాపిడ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపి చేసిన చిన్న పొరపాట్లను దివ్య తెలివిగా ఉపయోగించుకుంది."దివ్య దేశ్‌ముఖ్ టాన్ జోంగ్‌యీ, హారిక, ఇప్పుడు హంపిని ఓడించింది. ఈ విజయం సాధించడానికి ఆమె అత్యుత్తమ ఆటగాళ్లను ఓడించింది" అని ప్రపంచ చెస్‌లో అత్యంత గొప్ప కోచ్‌లలో ఒకరైన గ్రాండ్‌మాస్టర్ ఆర్‌బీ రమేష్ మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ అన్నారు. ఇంత చిన్న వయస్సులో ఈ విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతమన్నారు. అనేక మంది భారతీయ చెస్ ప్రతిభావంతుల ఎదుగుదలను పర్యవేక్షించిన రమేష్.. దివ్యలో వచ్చిన మార్పు పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఆమె ఇక కేవలం దూకుడుగా ఆడే క్రీడాకారిణి కాదన్నారు. ఆమె ఇప్పుడు పటిష్టమైన స్థానాలను ఆడుతోంది, ఎండ్‌గేమ్‌లను అన్వేషిస్తోందని చెప్పారు. ఒక యూనివర్సల్ ప్లేయర్‌గా మారుతోందని.. ఇది పరిపక్వతకు నిదర్శనమని కొనియాడారు. ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 విజేతగా దివ్య దేశ్‌ముఖ్ 50,000 డాలర్లు (సుమారు ?41.6 లక్షలు) ప్రైజ్ మనీ గెలుచుకుంది. రన్నరప్‌గా నిలిచిన కోనేరు హంపికి 35,000 డాలర్లు (సుమారు ?29.1 లక్షలు) లభించాయి. అయితే ఓపెన్ విభాగంలో విజేతకు 110,000 డాలర్లు లభిస్తుండగా.. మహిళా విభాగంలో సగం కంటే తక్కువ ప్రైజ్ మనీ ఉండటం గమనార్హం."టై-బ్రేక్‌లో, ఆట ఏ వైపుకైనా వెళ్లి ఉండవచ్చు, ఎందుకంటే ఇద్దరూ మంచి ఆటగాళ్లు, చాలా అలసిపోయారు. ఎవరైనా కుప్పకూలి తప్పులు చేసే అవకాశం ఉందని రమేష్ వ్యాఖ్యానించారు. "కాబట్టి దివ్య తన ఆలోచనలను అదుపులో ఉ ంచుకుని, చివరి తప్పు చేయకపోవడం చాలా మంచి విషయం. అటువంటి పెద్ద టోర్నమెంట్‌లో, కీలకమైన ఆటలో ఇది చాలా ముఖ్యం." అని పేర్కొన్నారు. ఆమె విజయం భారత చెస్ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు అని కోచ్ రమేష్ స్పష్టం చేశారు. ఇంతకు ముందు కేవలం ముగ్గురు భారతీయ మహిళలు మాత్రమే గ్రాండ్ మాస్టర్ టైటిల్ ను సాధించారని.. ఇప్పుడు ఒక టీనేజర్ ఈ ఘనతను సాధించిందని కోచ్ రమేష్ వెల్లడించారు. ఇది ఒక కీలక క్షణమని.. కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదని, దేశంలో మహిళా చెస్‌కు ఒక జ్యోతిని వెలిగించిన క్షణమని ప్రశంసలు కురిపించారు. ఏళ్లుగా పురుషుల విభాగంలో గుకేష్, అర్జున్, ప్రజ్ఞానంద వంటి టీనేజ్ సంచలనాలను భారత్ తయారు చేసింది. అయితే రమేష్ చెప్పినట్లుగా, మహిళల విభాగంలో అలాంటి స్ఫూర్తి కనిపించలేదు. "ఈ విజయం ఆ పరిస్థితిని మార్చగలదు," అని ఆయన అన్నారు. ఇది ఎక్కువ మంది బాలికలను 18 ఏళ్లు నిండకముందే గ్రాండ్‌మాస్టర్‌లుగా మారాలని కలలు కనేలా ప్రోత్సహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అహ్మదాబాద్‌లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌గా నిలవడం నుంచి బుడాపెస్ట్‌లోని చెస్ ఒలింపియాడ్‌లో బంగారు పతకానికి సహకరించడం వరకు, దివ్య ఎదుగుదల స్థిరంగా, అద్భుతంగా ఉంది. అయితే, బటూమి 2025 ఆమెకు ఒక పట్టాభిషేకం లాంటిది. ఒక ప్రపంచ కప్ ఛాంపియన్, ఒక గ్రాండ్‌మాస్టర్, ఒక టీనేజ్ ట్రెయిల్‌బ్లేజర్‌గా దివ్య దేశ్‌ముఖ్ కేవలం ఒక ట్రోఫీని గెలవడమే కాకుండా - కొత్త తలుపులను తెరిచింది.



ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..



# విజయవాడ వేదికగా 10న వార్-2 ప్రీరిలీజ్ వేడుక




యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ మల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ కు గట్టిగా రెండు వారాలు ఉంది. ఇద్దరు బడా స్టార్స్ ఉన్న సినిమాకు ప్రస్తుతం ఉన్నబజ్ సరిపోదు. అందుకే తెలుగు హక్కులు దక్కించుకున్న నిర్మాత కమ్ డిస్ట్రిబ్యూటర్ వార్ 2 కోసం భారీ ఎ÷-లానింగ్ రెడీ చేస్తున్నాడు. అందులో భాగంగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రంగం సిద్ధం చేస్తున్నాడు. కానీ ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ తో సెన్సేషన్ క్రియేట్ చేయాలనీ నాగవంశీ వ్యూహ రచన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో విజయవాడ లో ఆగస్టు 10న వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించనున్నారు. నిన్న, మొన్నటి వరకు కేవలం ఊహాగానాలు వినిపించగా ఇప్పుడు అక్కడే ఫిక్స్ చేసినట్టు- తెలుస్తోంది. ఈ వేడుకకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో పాటు- బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కూడా హాజరుబోతున్నారట. అదే జరిగితే వార్ 2 ఈవెంట్ హిస్టారీ క్రియేట్ చేయడం ఖాయం.


## కింగ్డమ్ నుంచి రగిలే రగిలే లిరికల్ సాంగ్ విడుదల

### తమిళంలో వాయిస్ ఓవర్ ఇచ్చిన సూర్య

విజయ్ దేవరకొండ ప్రధానపాత్రలో రానున్న 'కింగ్డమ్' గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కింది. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. జులై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా 'రగిలే రగిలే' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు 'మృత్యువు జడిసేలా.. శత్రువు బెదిరేలా..పద పద..' అనే పవర్‌ఫుల్ లిరిక్స్‌ను కృష్ణకాంత్ రాయగా.. సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. ఈసందర్భంగా చెన్నైలో ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు-చేశారు. అందులో విజయ్ మాట్లాడుతూ హీరో సూర్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీ-జర్‌కు వాయిస్ ఓవర్ ఇస్తారా అని అడగ్గానే అంగీకరించారని తెలిపారు. కింగ్డమ్' కథ అనుకోగానే దీన్ని తమిళంలో కూడా కచ్చితంగా విడుదల చేయాలని భావించాం. ఈ సినిమా విడుదలకు ముందు ముఖ్యంగా ఇద్దరికి కృతజ్ఞతలు చెప్పాలి. వారిలో ఒకరు హీరో సూర్య. నాకు మొహమాటం ఎక్కువ. ఎవరిని సాయం అడగలేను. 'కింగ్డమ్' తమిళ టీజర్‌కు సూర్య వాయిస్ ఇస్తే బాగుంటుందని దర్శకుడు తెలిపారు. నేను ఈ మాట అడగ్గానే సూర్య ఓకే చెప్పారు. ఆయన పవర్‌ఫుల్ వాయిస్ టీజర్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చేసింది. థాంక్యూ సూర్య అన్న అని అన్నారు. ఇక రెండో వ్యక్తి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్.. అతడు ఈ సినిమాకు ప్రాణం పెట్టాడు. ఇప్పటికీ దీని పనుల్లోనే బిజీగా ఉన్నాడు. అతడిని కిడ్నాప్ చేసి నాతోపాటే ఉంచుకోవాలని ఉంది. ఈ సినిమా విషయంలో నేను చెప్పిన అప్‌డేట్స్ కంటే అనిరుధ్ చెప్పినవే వైరల్ అయ్యాయి. ఇటీ-వల జరిగిన ఈవెంట్‌లో కూడా ఈ చిత్రం మా అందరికీ మైల్‌స్టోన్ అవుతుందని అనిరుధ్ చెప్పాడు. ఆ మాటనే ఎంతోమంది షేర్ చేశారు. మరో రెండు రోజుల్లో 'కింగ్డమ్' మీ ముందుకురానుంది. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అని తెలిపారు.



## ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ పార్ట్ పూర్తి



పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ - హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని -క్లైమాక్స్ పూ-ర్తయినట్లు- తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది. ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూ-ర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మె-రుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనమని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది. గబ్బర్ సింగ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో దీనిపై సినీప్రియులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.



## మహావతార్ నరసింహ అద్భుతం

### చిత్ర బృందాన్ని మెచ్చుకున్న ప్రభాస్



ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణగాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది. యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి. ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.

## నిధి మరో పాన్ ఇండియా జాక్ పాట్..!



ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ కెరీర్ టాలీవుడ్ మళ్లీ ట్రాక్ ఎక్కేసింది. తెలుగులో మొదటి రెండు సినిమాలు అక్కినేని హీరోలతో చేసి డిజప్పాయింట్ చేసిన అమ్మడు పూరీ డైరెక్షన్ లో ఇస్మార్ట్ శంకర్ సినిమా చేసి అదరగొట్టేసింది. ఐతే ఆ తర్వాత తెలుగు సినిమాలు కాకుండా తమిళ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేసింది. మళ్లీ హరి హర వీరమల్లు, రాజా సాబ్ తో తెలుగులో సందడి చేస్తుంది. సినిమాల కన్నా సినిమా రిలీజ్ టైం లో హీరోయిన్స్ చేసే సపోర్ట్ ఎక్కువ కనబడుతుంది. వీరమల్లు సినిమాకు పవన్ కళ్యాణ్ కన్నా ముందు నిధి బూస్టింగ్ సినిమాకు హెల్ప్ అయ్యింది. అందుకే నిధిని మళ్లీ మళ్లీ చూడాలని ఉందని తెలుగు ఆడియన్స్ అంటున్నారు. ఈ క్రమంలోనే అమ్మడు ఒక పాన్ ఇండియా క్రేజీ ప్రాజెక్ట్ లో ఛాన్స్ పట్టేసిందని తెలుస్తుంది. నిధి ఇప్పటికే ప్రభాస్ రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా కూడా అమ్మడికి మంచి బ్రేక్ ఇచ్చేలా ఉంది. నెక్స్ట్ నిధి మరో స్టార్ సినిమా అది కూడా పాన్ ఇండియా బొమ్మ లో అవకాశం అందుకుందట. నిజంగానే అది నిధికి జాక్ పాట్ అని చెప్పొచ్చు. అందులో సోలో హీరోయిన్ గా నిధికి ఆఫర్ వచ్చిందట. అది నిజంగానే అమ్మడికి లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు. నిధి అగర్వాల్ దూకుడు చూస్తుంటే మళ్లీ తెలుగులో అదరగొట్టేలా ఉంది.



## సతీలీలావతిగా లావణ్య త్రిపాఠి

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా దీని టీ-జర్‌ను టీ-మ్ విడుదల చేసింది. సోషల్ మీడియాలో వచ్చే కౌంటర్స్, సరదాగా సాగే పంచ్‌లతో ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.


Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
30 జూలై 2025


# బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- జక్కన్నపల్లి-నర్వ మధ్య రూ.2.90 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**నేటి సాక్షి,నారాయణపేట, జులై 29 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలంలోని జక్కన్నపల్లి గ్రామం నుండి నర్వ వరకు రూ.2 కోట్ల 90 లక్షల నిధుల తో నిర్మించనున్న 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులకు ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, యువజన సేవలు, క్రీడల మరియు మత్స్యశాఖ మంత్రి వర్యులు డా. వాకిటి శ్రీహరి గారు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు మెరుగు పరచడం ద్వారా అభివృద్ధి వేగాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా



మంత్రివర్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలంధర్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జగదభి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో శాంతి భద్రతలపై ఎంపీ ఆందోళన

- లోక్ సభలో రూల్ 377 ద్వారా కేంద్రం దృష్టికి మిదున్ రెడ్డి అక్రమ అరెస్టు అంశం

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్‌లో క్షీణించిన శాంతి భద్రతల అంశాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం మేటర్ అండర్ రూల్ 377 ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు క్షీణించాయని, పరిస్థితి విషమంగా మారిందని, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రమాదకరమైన దాడి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఈ సమావేశాలలో తనతో పాటు ఉండాల్సిన తన సహచరుడు, రాజంపేట ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్



పార్టీ ఫ్లోర్ లీడర్ పి.వి.మిథున్ రెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేయడం గురించి ప్రస్తావించారు. ఇదొక్క సంఘటనే కాదని, ఇవన్నీ కుట్రల శ్రేణిలో భాగమని సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం, ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారిని బెదిరించడం, పోలీసు యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం, ఇవన్నీ రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలుగా భావించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచడం మాత్రమే కాకుండా, న్యాయం, సమానత్వం, ప్రాతినిధ్య పరంగా పాలన అనే సూత్రాల ఉల్లంఘన అని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలన కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, రాజ్యాంగం అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలి ఎంపీ కోరారు.

# తాగునీటి సమస్య తీర్చిన దేవరకద్ర ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే జిఎంఆర్ కు ధన్యవాదాలు తెలిపిన గద్దె గూడెం గ్రామస్తులు

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 29 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలంలోని గద్దెగూడెం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) తీర్చారు. గద్దె గూడెంలో తాగనీటి ఎద్దడి ఉందని ఇటీవల సమస్యను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సమస్య తెలుసుకున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వెంటనే గద్దె గూడెం లో సోమవారం రాత్రి బోరు వేయించారు. గత పాలకులు ఎన్ని సార్లు తాగునీటి సమస్య గురించి చెప్పిన పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు.ప్రస్తుత ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అడిగిన వెంటనే ప్రత్యేక చొరవ తీసుకోని మా గ్రామ నీటి సమస్య తీర్చడానికి బోర్ వేసినందుకు ఎమ్మెల్యేకు గద్దె గూడెం గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




బోర్ వేసే కార్యక్రమంలో గద్దె గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి జాఫర్, బక్క రాములు, బత్తుల సతీశ్వర్, నూరే శ్రీను, నూరే గోపాల్, బుధుర్ శాంతయ్య,బీమా రాయుడు, పూర్ణిత, తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే

- కొత్తకోటలో ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్ల పంపిణీ

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 29 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే అక్కడ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శానిటేషన్ కిట్లను పంపిణీ చేశారు. అలాగే అక్కడ నిర్వహించిన వన



మహోత్సవ కార్యక్రమాల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొని మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

**నేటి సాక్షి, నారాయణపేట,జులై 29 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధ్వర గ్రామానికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని పిల్లి కొండయ్య కలక్టర్ ను కోరుతున్నారు.మంగళవారం. స్థానిక విలేకరులతో పిల్లి కొండయ్య మాట్లాడుతూ పలుసార్లు ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం పలుసార్లు దరఖాస్తులు చేసుకున్న ఇల్లు రాలేదని మొరపెట్టుకున్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న నేటికీ తమకు ఇందిరమ్మ ఇల్లు రాలేదన్నారు. రేకుల ఇంటిలో నివాసం ఉంటున్నామని భార్యాభర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వస్తారే తప్ప నిరుపేదలను ఆదుకోవడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా నారాయణపేట జిల్లా కలెక్టర్ గారు స్పందించి



మాధవర్ గ్రామానికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని బాధితులు పిల్లి కొండయ్య భాగ్యరేఖలు కోరారు.

# మిషన్ భాగీరథ పైప్లైన్ లీకేజీ పట్టించుకోని అధికారులు



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 29 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఎలిగిండ్ల గ్రామ స్టేజి సమీపంలో మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ ద్వారా తాగునీరు వృధా పోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని వరుడు రైతు వారమడ్డి నర్సింలు తెలిపారు. గతంలో పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ఆయన వివరించారు. మిషన్ భగీరథ అధికారులు స్పందించి పనులను మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు.

# ఆలయ అభివృద్ధికై ప్రొసీడింగ్స్ ఇచ్చిన జువ్వాడి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండలోని గుమ్లాపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర ఆలయ ఉత్తర ద్వారా అభివృద్ధి కొరకై మూడు లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు మంగళవారం గుమ్లాపూర్ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, మన రాష్ట్రా ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క అభివృద్ధి,సంక్షేమమే, ధ్యేయంగా ముందుకు సాగుతుందనిన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు "వెంకటేశ్వర సేవాసమితి 'సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల అవగాహన సదస్సు

## ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై.వెంకట్రామారెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 29 :** పేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గున్ముక్ల గ్రామం నందు జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో వై. వెంకట్రామి రెడ్డి గారి అధ్యక్షతన ఎఫ్ సి ఓ సభ్యత్వ అవగాహణ సదస్సు కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో కె. వెంకట్రాములు సెక్రెటరీ, గ్రామ రైతులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నందు కొంత మంది రైతులు సభ్యత్వ రుసుము రూ, 2000 /-చెల్లించడం జరిగింది. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31న స్పాట్ కౌన్సిలింగ్




**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 31:** నారాయణపేట జిల్లాలోని మరికల్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల యందు ఇంటర్మీడియట్ లో 2025-26 విద్యా సంవత్సరానికి. ప్రథమ సంవత్సరం ఎంపీసీ ,బైపీసీ, గ్రూపులలో మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 31న (గురువారం )స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఎస్సీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నాగమణి మాల గారు తెలిపారు. ఎస్ఎస్సి మార్చి 2025 లో సాధించిన మార్కుల ప్రకారం అడ్మిషన్ ఇవ్వబడును. విద్యార్థులు ఈనెల 31వ తేదీన ఉదయం 9 గంటల నుండి 1:00 గంట వరకు మరికల్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల యందు పేరు నమోదు చేసుకోగలరు. విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో వచ్చి స్పాట్ అడ్మిషన్లు పొందగలరు. చిరునామా : టీజీస్వర్స్ /జేసీ (జి) మరికల్ రాయచూరు రోడ్, సబ్ స్టేషన్ ఆపోజిట్( పీహెచ్ పక్కన)

# మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 29 :** హైదరాబాద్ లో మృతి చెందిన దేవరకద్ర మాజీ సర్పంచ్ కొండ సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధు-సూదన్ రెడ్డి (జిఎంఆర్) పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పార్థివ దేహం పై పూలమాల వేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగుల పంచమి పండగ



**నేటి సాక్షి,గన్నేరువరం( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలో నాగుల పంచమి కార్యక్రమాన్ని ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. శ్రావణమాసం ప్రారంభమై మంగళవారం రోజున గన్నేరు వరం మండలం కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద నాగదేవత ఆలయంలో భక్తులు పుట్టలో నాగదేవతకు ఆవు పాలు పేలాలు నైవేద్యం పూలతో పాటు టెంకాయలు కొట్టారు. నాగ దేవతకు పూజ చేస్తే దోషాలు తొలగిపోతాయి అనే నమ్మకంతో మహిళలు పూజలు నిర్వహించారు. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే తమ భర్తలు చల్లగా ఉండాలని పంటలు బాగా పండాలని వారు నాగదేవతకు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమాలు మండలంలోని పలు గ్రామాల్లో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో పిల్లాపాపలతో ఉదయాన్నే పుట్ట దగ్గరికి వెళ్లి ఆయా గ్రామాల ప్రజలు నాగుపాము కు ఆవు పాలు పోసి తమ భక్తుని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో పిల్లలు మహిళలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా బ్యాగులు బుక్కులు పెన్నులు పంపిణీ

**సేవ యువత ఫౌండేషన్ ఆధ్వర్యంలో**



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అజయ్ గౌడ్) :** మండలంలోని జంగపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ సేవ యువత ఫౌండేషన్ సభ్యులు దాతల సహాయంతో ఉచితంగా బ్యాగులు ,బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ప్రభుత్వ స్కూల్లో చదువుతున్న పేద విద్యార్థులందరికీ ఆర్థికంగా ఎలాంటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతో చదువుల్లో రాణించాలని మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు దాతల సహాయంతో ప్రభుత్వ పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తామని సేవా యువత ఫౌండేషన్ సభ్యులు తెలిపారు..ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు..

# ఘనంగా నాగుల చవితి



**నేటి సాక్షి బుగ్గారం.నక్క.శంకర్ :** అంగరంగ వైభవంగా నాగుల చవితి పండగ జరిగింది బుగ్గారం మండలం గోపులాపురం గ్రామంలో ప్రతి ఏటా నాగుల చవితి పండగ నాడు గ్రామస్తులు పండుగను ఘనంగా నిర్వహిస్తారు అదేవిధంగా ఈ ఏడాది కూడా మంగళవారం రోజు నాగుల చవితి పండగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ఈ పండగ సందర్భంగా బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ మరియు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జన శ్రీనివాస్ నాగదేవత టెంపుల్ ని సందర్శించారు వారితోపాటు పలువురు కాంగ్రెస్ యువ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# చేనేత కార్మికులకు థ్రిఫ్ట్ ఫండ్ అమలు చేయాలి

- టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ
- టి యు సి ఐ జిల్లా నాయకులు కెంచె నారాయణ
- టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటీ, నర్సిములు




**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 29 :** ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో చేనేత సహకార సంఘం 1951సం"రంలో ఏర్పడింది అందులో దాదాపు 4265 కార్మికులు పనిచేస్తున్నారు గాంధీనగర్ కాలనీకి చెందిన చేనేత కార్మికులకు సంఘం తరఫున వంద మందికి ఇండ్లు నిర్మించి ఇచ్చినారు, చేనేత పనిముట్లు ఇచ్చి కాలనీ నిర్మించారు ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు వెంటనే ఇండ్ల పట్టాలను వెంటనే ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, నేతన్న థ్రిఫ్ట్ పండ్ మర మొగ్గల కార్మికులకు నేతన్న పొదుపు పథకం జియో టాగింగ్ ఉన్న కార్మికులకు పథకం అమలు చేయకుండా నేతన్న పొదుపు పథకం చేనేతకు సంబంధంలేని కార్మికులకు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు అసలైన కార్మికులకు వెంటనే నేతన్న పొదుపు పథకం ని ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత మీనా ఆధారపడి జీవిస్తున్న మర మొగ్గల చేనేత కార్మికులను పేర్లను సొసైటీ నుండి తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పుడున్న సహకార సంఘంలో 72 సభ్యులు మాత్రమే ఉన్నారు. నారాయణపేట పట్టణం లో వందలాది మంది కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని మొగ్గాలు నేస్తున్న కార్మికులకు జౌళి శాఖ అధికారి ఎ.డి వెంటనే సహకార సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో చేనేత కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు గాంధీనగర్ కు చెందిన చేనేత కార్మికులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తులసిదాస్, వెంకట్ రావు, నరేష్, నిఖిల్, జైపాల్, జగదీష్, అభిషేక్, చంద్రకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు పోవాలి గడపగడపకు బిజెపిని తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ , బిఆర్ఎస్ లకు ప్రజలు ఆదరించే పరిస్థితి లేదు
- భవిష్యత్తు అంతా బిజెపిదే బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్) :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బిజెపి నాయకులు కార్యకర్తలందరూ. ప్రతి పల్లె కు పోవాలని, భారతీయ జనతా పార్టీని గడపగడపకు తీసుకువెళ్లాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గన్నేరువరంలో బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ అధ్యక్షతన బిజెపి ముఖ్య నేతల సమావేశం నిర్వహించారూ. ఈ సమావేశానికి ముఖ్య ఆ తిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమాన్ని ఆగస్టులో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పల్లె పల్లెకు బిజెపి ప్రోగ్రాం ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. పార్టీ శ్రేణులు పల్లె పల్లెకు బిజెపి ప్రోగ్రాం ను సక్సెస్ చేయాలన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలని బిజెపి శక్తి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని అన్నారు. గత బిఆర్ఎస్ మాదిరిగానే నేటి కాంగ్రెస్ సర్కార్ పాలన కొనసాగుతుందని ఆయన విమర్శించారు.జూట మాటలు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ చేసింది గోరంతా అయితే కొండంత ప్రచారం చేసుకుంటుందని ఆయన ఘాటుగా విమర్శించారు. అరకోరా పథకాలను అమలుచేసి ప్రజలను నిలువునా మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేనన్నారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి మళ్లీ కాంగ్రెస్ రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని, ప్రజలను మభ్యపెట్టడానికి మళ్లీ కొత్త నాటకాలు ప్రదర్శిస్తుందని ఆయన విమర్శించారు. ఊళ్ళల్లో కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత మొదలైందని , జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఆఫలితం కాంగ్రెస్ కు కనబడుతుందన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ అసలు గుర్తించడం లేదని ఆ పార్టీ అవుట్ డేటెడ్ పార్టీ అయిందన్నారు. ప్రజలంతా బిజెపి మోదీ ప్రభుత్వ పనితీరుపై విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి మోదీ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని ఇక భవిష్యత్తు అంతా బిజెపి దేనిని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి, ఓబీసీ మోచ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడిచర్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి ,రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, సీనియర్ నాయకులు ఎలేటి చంద్రారెడ్డి,కౌన్సిల్ మెంబర్ విలాసాగారం రామచంద్రం, కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, నాయకులు ఆరికొంతం అనిల్ రెడ్డి, పుల్లెల రాము,అట్టికం రామచంద్రం పంబాల రాజశేఖర్,దాడి గొప్ప వినయ్, బండి తిరుపతి, గాద వెంకన్న మద్దూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# సినారె కలానికున్న ప్రత్యేకత-శబ్దశక్తి అర్థ యుక్తి



**నేటిసాక్షి మిర్యాలగూడ రూరల్ జులై 29:** సినారే తన రచనల ద్వారా తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషిచేశారని అలాగే ఇప్పటి యువకులకు యువ సాహితీవేత్తలకు వారు రాసిన ఆధుని కాంధ్ర కవిత్వం సాంప్రదాయాలు ప్రయోగాలు అన్న సిద్ధాంత గ్రంథం నేటికీ ప్రామాణికంగా ఉండటమే వారి యొక్క ప్రతిభకు నిదర్శనమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్ప గూడెం పాఠశాలలో సి. నారాయణరెడ్డి 94వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ సినారే రచనల్లో శబ్దశక్తి, అర్థయుక్తి ఎంతోమంది ని ఆకర్షించిందని, సినీ వినీలాకాశంలో నిలిచిన అభినవ అక్షర కర్ణుడుగా నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని దగ్గర నుండి నేటి అరుంధతి సినిమాలోని జేజమ్మ' """పాట వరకు ఎన్నో వందల పాటలను అందించి సినీ కవిగా కీర్తి గడించారని, ప్రపంచ సాహిత్య సమ్మేళనంలో తెలుగు భాష ప్రతినిధిగా పాల్పంచుకున్నారని పల్లెపరిమలం నింపుకొని మట్టిని ముద్దాడిన తెలంగాణ తేజ మని వారి సాహిత్య కృషిని నేటి తరం కొనసాగించవలసిన ఆవశ్యకత ఉన్నదని అందుకే నేటి యువకులు, సాహితివేత్తలు వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎడవల్లి దామోదర్ రెడ్డి, పి జగదీశ్వర్ రెడ్డి, ఒట్టె మాధవి, టి శ్రీనివాసరెడ్డి, రవికుమార్, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాలి



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ఈ నెల 25 తేదీన హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో జగిత్యాల జిల్లా నుండి పాల్గొన్న గొల్లపల్లి మండలంలోని లక్ష్మి పూర్ గ్రామానికి చెందిన చేపూరి మోక్షిత మెరుగైన ప్రదర్శన కనబరిచి కాంస్య పదకం గెలిచిన చేపూరి మోక్షత ను గోవిందుల లావణ్య జలపతి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిరుపేద కుటుంబానికి చెందిన మోక్షిత రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడం అభినందనీయం అన్నారు.గ్రామీన స్థాయిలో ఎంతో మంది క్రీడాకారుల్లో ప్రతిభ దాగి ఉన్నదని సదుపయాలు లేక వెనక బడుతున్నారని గ్రామీన స్థాయి క్రీడాకారులకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే జాతీయ స్థాయి అకాడమీలను తల ధన్నే ఫలితాలు తీసుకు వస్తారని క్రీడాకారులకు గ్రామీణ స్థాయిలో సరైన శిక్షణ అందుకే క్రీడాకారులు వెనక బడుతున్నారు అన్నారు రాష్ట్ర స్థాయి-ంలో పథకం గెలిచిన మోక్షిత ని తన విజయానికి గ్రామీణ స్థాయి క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇస్తున్న కోచ్ మహేందర్ పటేల్ కి కృతజ్ఞతలు తెలిపారు.విజయం సాధించిన క్రీదాకారిణిని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ గువ్వా శ్రీనివాస్ డి వై ఎస్ ఓ రవికుమార్, పాదం తిరుపతి అసోసియేషన్ సభ్యులు రాజు రాజేందర్ సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారిని సోనియా అభినందించారు

# పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇండ్లు,రేషన్ కార్డులు ఇవ్వలేదు

- కొత్తకోటలో రేషన్ కార్డుల పంపిణీ
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర జూలై 29 :** పదేళ్ల కెసిఆర్ పాలనలో పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం కొత్తకోట మండల, మున్సిపాలిటీలకు చెందిన రేషన్ కార్డ్ లబ్దిదారులకు రేషన్ కార్డుల పంపిణీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. మహిళలకు ఫ్రీ జర్నీ, 2 లక్షల పంట రుణమాఫీ, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల తో పాటు రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. ఈ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందన్నారు. అప్పుడు కానీ, ఇప్పుడు కానీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర పక్రియ అని ఎమ్మెల్యే అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి, రేషన్ షాప్ ల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేశారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ది దారులకు చెక్ లను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారుల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ హర్షణీయం

- పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా భరోసా ఇస్తుంది-సమతా ప్రకాష్

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా బారాసోను ఇస్తుంది ఇది పేదల ప్రభుత్వమని... మహేశ్వరం నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సమత ప్రకాష్ అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక రేషన్ కార్డుల పంపిణీ నిర్ణయం ద్వారా పేద ప్రజలందరికీ నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం హర్షనేయమని గత 12 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ది అని అన్నారు.. ఈ సందర్భంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మహేశ్వరం నియోజ కవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు కొత్తగా వచ్చిన కార్డుల తో కలిపి రాష్ట్రంలో మొత్తం కార్డులు లబ్ధిదారులకు సంఖ్య 95.56 లక్షలకు చేరుకుందని..3.09 కోట్లకు పైగా లబ్ధిదారులు ఉన్నారని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దర్శని కథ నుండి ప్రేరణ పొందిన ఈ పథకం నిజమైన సంక్షేమాన్ని ప్రతీక అని అన్నారు గతంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టాన్ని ఆమోదించి పేద ప్రజలకు భరోసా ఇచ్చిందని అన్నారు దీని ద్వారా ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ జనాభాలో 80% మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం పూర్తిగా ఉచితంగా అందించే రాష్ట్రంగా నిలిచిందన్నారు అటువంటి సన్న బియ్యం పేదలకు ఎంతో సంతోషముగా ఆత్మగౌరవంతో లబ్ధి పొందుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు.. మహేశ్వరం నియోజకవర్గం లో ఇంకా ఎవరైనా... లబ్ధిదారులు ఉంటే.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు పేద ప్రజలందరికీ అండగా.. నిలుస్తూ ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది.. అని సమత ప్రకాష్ తెలియజేశారు



# సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక

- మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

**నేటిసాక్షి, రాయికల్:** సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. మంగళవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని మూట పెళ్లి గ్రామంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య,ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు.శిబిరంలో 84 మందికి కంటి పరీక్షలు చేయగా 12 మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు పట్టణ తో పాటు మారుముల గ్రామాల్లో విస్తరిస్తున్నామన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 2893 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమం




లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్, మాజీ జడ్పీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి, క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, కట్ల నర్సయ్య,జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్, గ్రామీణ వైద్యులు రమేష్, గ్రామ నాయకులు మండ రమేష్, ఏలేటి రాజేందర్,అరె శ్రీనివాస్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు న్యాయం చేస్తుంది



- పది లక్షలకు పైగా పాత కార్డులు రద్దు చేసి పేదలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్
- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రములో నిర్వహించిన విలేఖరులక సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అందుగుల సత్యనారాయణ కందుకూరు మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మూల హనుమంత్ రెడ్డి మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు సభావత్ గణేష్ నాయక్ ఎగ్గడి కృష్ణ వుండెల బాబురావు గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, మహేందర్ కుర్మా సుధాకర్ రెడ్డ,దుర్గ ప్రసాద్ లు మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందిని గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యక పోగా 10 లక్షలకు పైగా పాత కార్డులు రద్దు చేసి పేదలకు తీవ్ర అన్యాయం చేసి నిసిగ్గుగా నేడు బిఅర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరు లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులు ఇచ్చామంటూ చిలుక పలుకులు పలుకుతాన్నారని అన్నారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిన కాడికి దోచుకుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒకే సారి 5 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తూ నూతన రేషన్ కార్డుల మంజూరు నిరంతర పక్రియగా కొనసాగించాలని ప్రజా ప్రభుత్వం నిర్మాయించిందని అన్నారు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రతి పేద కుటుంబానికి చేయూత నందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని వారు అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారు అన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్

# ఇంటర్మీడియట్ గణితశాస్త్ర బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

**నేటి సాక్షి - లక్షెటిపేట,(రేగుంట ప్రసాద్):** కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయం లక్షెటీపేట యందు ఖాళీగా ఉన్న మేథమాటిక్ సబ్జెక్టు బోధనకు గెస్ట్ లెక్చరర్ పోస్టు భర్తీ చేయడానికి ఎంఎస్సీ మాథమాటిక్ , బిఎడ్ చదివిన మహిళ అభ్యర్ధుల నుండి దరఖాస్తులు స్వీకరించడమైనది,30.07.2025 బుధవారం రోజున ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు ధరఖాస్తులు ఇవ్వగలరని పాఠశాల ప్రత్యేక అధికారిని ఎన్.కవిత గారు తెలిపారు

# దేవరకద్ర మాజీ సర్పంచ్ కి మాజీ ఎమ్మెల్యే ఆల నివాళి



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 29 :** హైదరాబాద్ లో మృతి చెందిన మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మాజీ సర్పంచ్, సీనియర్ రాజకీయ నాయకుడు, కొండా సుధాకర్ రెడ్డికి మంగళవారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఘనంగా నివాళులు ర్పించారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లో చికిత్స తీసుకుంటూ సోమవారం దేవరకద్ర మాజీ సర్పంచ్ కొండ సుధాకర్ రెడ్డి మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి హైదరాబాద్ అత్తాపూర్ లోని సుధాకర్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అపార రాజకీయం అనుభవం గల వ్యక్తి సర్పంచ్ గా మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ప్రజలకు, రైతులకు విశేష సేవలనందించరన్నారు. ఆయన అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహా రెడ్డి, నాయకులు కొండా భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉస్కిల వెంకట్రాములు,బీసు శ్రీనివాస్ రెడ్డి,హాస్నోద్దీన్ లతో పాటు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగదేవతకు ఆవు పాలు పేలాలు నైవేద్యం

మాజీ సర్పంచ్ అనిత కిషన్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగలాపూర్ గ్రామం లో నాగుల పంచమి కార్యక్రమాన్ని ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. శ్రావణమాసం ప్రారంభమై మంగళవారం రోజున నాగదేవత ఆలయంలో భక్తులు పుట్టలో నాగదేవతకు ఆవు పాలు పేలాలు నైవేద్యం పూలతో పాటు టెంకాయలు కొట్టారు. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే తమ భర్తలు చల్లగా ఉండాలని పంటలు బాగా పండాలని వారు నాగదేవతకు మొక్కుకున్నారు మహిళలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో పిల్లాపాపలతో ఉదయాన్నే పుట్ట దగ్గరికి వెళ్లి నాగుపాము కు ఆవు పాలు పోసి తమ భక్తుని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత పిల్లలు మహిళలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భూపతిపూర్ లో సెంట్రల్ టీం విజిట్



**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో మంగళవారం సెంట్రల్ టీం పర్యటించింది. స్వచ్ఛ సర్వేక్షణ్లో భాగంగా కేంద్ర బృంద సభ్యులు వి.మధుకర్ ఆధ్వర్యంలో ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల వాడకం, పారిశుధ్య నిర్వహణ తదితర ఆంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బింగి చింజీవి, కార్యదర్శి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులలో నిందితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష

### 5000 రూపాయల జరిమానా.

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు సంపంగి మహేష్ వయస్సు 27సంవత్సరాలు అనే వ్యక్తి ప్రేమిస్తునను పెళ్లి చేసుకుంటాను అని వెంటపడి ఆమెకు మాయ మాటలు చెప్పి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద తేదీ 14-09-2022రోజున ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క కేసును దర్యాప్తు చేసిన ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, ఎస్.ఐ కిరణ్ కుమార్ లు కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి శ్రీ నారాయణ, 1%st Addl. District & Sessions Judge, మంగళవారం రోజున నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లేశం గౌడ్. ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, ఎస్.ఐ కిరణ్ కుమార్ ,CMS ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ మరియు రాజు లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

### దేవాలయాల్లో సంప్రదాయ రీతిలో పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర జూలై 29 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది నాగుల పంచమి వేడుకలను నియోజకవర్గంలోని ఆయా మండలాలలో లోనున్న గ్రామాలలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతలకు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆయా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంతోపాటు దేవరకద్ర మండలంలోని గోపన్ పల్లి తదితర గ్రామాలలో నాగుల పంచమి వేడుకలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- పిఆర్టీయు టిఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు ఆనందరావు




**నేటిసాక్షి, రాయికల్ :** ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు అన్నారు. రాయికల్ మండలం సింగరావుపేట సోషల్ వెల్ఫేర్ స్కూల్ బాయ్స్ హై స్కూల్ లో మంగళవారం ఉపాధ్యాయ సమస్యలు తెలుసుకొని, సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమావేశం లో అయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. హెల్త్ స్కీమ్ వర్తించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. గురుకుల పాఠశాల పని వేళల మార్పునకు ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశారని,త్వరలోనే ఉత్తర్వులు వస్తాయన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తించే విధంగా పిఆర్టీయు టిఎస్ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, బొమ్మకంటి రవి కుమార్, రాష్ట్ర కార్యదర్శి జాదవ్ వసంత రావు, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య లు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుద్ధతతో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

### ప్రిన్సిపాల్ దామెర అనిత



**నేటి సాక్షి ప్రతినిధి ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని మహాత్మా జ్యోతి రావు పూలే పెద్దాపూర్ పాఠశాల నందు ఆర్.బి.ఎస్.కె రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం పరకాల టీమ్ బి వైద్య బృందం నాలుగు రోజులుగా పాఠశాలను సందర్శించి ప్రిన్సిపాల్ దామెర అనిత, ఏటీపీ చంద్రకళ, హెచ్ ఎస్ అస్మా విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి తగిన మందులు అందచేశారు. రక్తహీనత, థైరాయిడ్,, షుగర్,పి సి డి ఓ కడుపునొప్పి,జ్వరం, దగ్గు మొదలగు వ్యాధులతో బాధ పడుతున్న విద్యార్థినులకు ఆర్ బి ఎస్ కే వాహనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆత్మకూరు కి తరలించి డా.స్వాతి మెడికల్ ఆఫీసర్ చే వైద్య చికిత్సలు,రక్త పరీక్షలు చేయించి తగిన మందులు ఇప్పించారు.సీజనల్ వ్యాధులు చర్ది,దగ్గు,జ్వరం,వాంతులు, డయేరియా, మలేరియా, డెంగ్యూ,వైరల్ జ్వరం మొదలగు ఇన్ఫెక్షన్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సూచనలు తెలియజేసినారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించవలెనని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

- జిల్లా ఎన్నికల కన్వీనర్ పగడాల కాళీ ప్రసాద్ రావు



**నేటి సాక్షి ప్రతినిధి ఆత్మకూర్ :** ఆత్మకూరు,దామెర ఉమ్మడి మండలాల ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యచరణ కొరకు ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఆత్మకూరు,దామెర మండలాల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, వేల్పుల రాజ్ కుమార్ లు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్,రాష్ట్ర నాయకులు మంద ఐలయ్య, కన్నెబోయిన రాజయ్య యాదవ్, వంగాల సమ్మిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అరు గ్యారంటీలు 66 హామీలు 420 మోసాలను మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో గ్రామ పంచాయతీలు అభివృద్ధి అని,కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది.గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇల్లు చెప్పుకుంటున్నారు.కానీ ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారు. ఈ విషయాన్ని కార్యకర్తలు ప్రజలకు వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల స్థానిక సంస్థల ప్రభారి గుజ్జ సత్యనారాయణ రావు,దామెర మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ కాచం గురుప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పీ జయంత్ లాల్,జిల్లా ఉపాధ్యక ఆర్ పీ జయంత్ లాల్,జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి,కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, పావుడల మధుకర్ ,ఆత్మకూరు మండలం స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ బయ్యారాజు,దామెర ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ఆచార్య,రవ్వ శివప్రసాద్, గందు ముకేశ్, సూర చందర్, దామెర,ఆత్మకూరు మండలాలకు చెందిన జిల్లా నాయకులు వివిధ మోర్చాల మండల అధ్యక్షులు, మండల నాయకులు,శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకాలు

### పంచలింగాల శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు



**నేటి సాక్షి- ఆత్మకూర్ :** నాగ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పంచలింగాల శివాలయములోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, నాగేంద్ర స్వామికి వేద పండితులు వచనూరు శ్రవణ్ శర్మ పర్యవేక్షణలో పంచ అమృతాలతో అభిషేకాలు వేదమంత్రోత్సవాలతో నిర్వహించారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని పంచలింగాల శివాలయం, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో నాగ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పంచ అమృతాలు, ఆవు పాలు, రకరకాల పుష్పాలతో విశేష పూజలు నిర్వహించి భక్తులందరికీ పండితులు తీర్థ ప్రసాదాలను అందజేసి వేద పండితులు మాట్లాడుతూ నాగ పంచమి పర్వదినం రోజు విశేష పూజలు నిర్వహించిన భక్తులందరికీ స్వామి వారి అనుగ్రహము లభిస్తుందన్నారు

## పాఠశాలలో రెండవ జత బట్టల పంపిణీ

- గుమ్మడవెల్లి గ్రామంలో.. రెండో విడత బట్టల పంపిణీ




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామాల్లో ఎంపీ యుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో విద్యార్థుల ఆనందాన్ని రెట్టింపు చేస్తూ, ఈ విద్యా సంవత్సరం లో రెండవసారి రెండవ జత యూనిఫార్ములు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంతోషదాయక ఘట్టం అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శోభా మరియు మహిళా సంఘం అధ్యక్షులు రజిత హాజరుతో మరింత వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ధర్మానాయక్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను మనవి చేశారు. ఆయన పేర్కొన్న ముఖ్యమైన సౌకర్యాలు: ప్రతి ఉదయం 9 గంటలకు ఆరోగ్యానికి ఉపయోగకరమైన రాగి జావా, బిస్కెట్లు ఒక రోజు తప్పించి ఒక రోజు గుడ్లు ం పోషకాహారంతో నిండి, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ ం విద్యలో ఎలాంటి ఆర్థిక భారము లేకుండా చక్కటి మధ్యాహ్న భోజనము ం రుచికరంగా, శుభ్రంగా ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ం విద్యతో పాటు ప్రతిభకు వేదిక గుణాత్మక విద్య ం విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకై బలమైన పునాది ఈ సదుపాయాలన్నీ కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే లభ్యమవుతున్నాయని, అందుకే గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తు బాటలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎంతో చురుకుగా పాల్గొని, విద్యార్థుల ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లల చిరునవ్వులు ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి.

## ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

### మున్సిపల్ కమిషనర్ మనోహర్



**నేటిసాక్షి, రాయికల్ :** ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 6,10,12 వార్డులలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి,హౌసింగ్ ఎ.ఇ తిరుమల, మున్సిపల్ సిబ్బంది రజాక్, గంగారెడ్డి, అశోక్ వార్డు కమిటీ సభ్యులు మచ్చ శేఖర్, బాపురపు రాజీవ్, నాయకులు శివ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపండి

- కందుకూర్ మండలంలోని ఇతర గ్రామాలను విలీనం చేయండి.
- మంత్రి శ్రీధర్ బాబుతో కేఎల్ఆర్, మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డి భేటీ

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** ఫోర్త్ సిటీలో కందుకూర్ మండలంలో ఇతర గ్రామాలు, మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్ లో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను శ్రీధర్ బాబుకు కేఎల్ఆర్, రంగారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ జీవో సవరణ, మహేశ్వరం మండలం, కందుకూర్ మండలంలో ని ఇతర



గ్రామాలను కలిపే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి గారే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు .ప్రజా ప్రతినిధులు, మహేశ్వరం, కందుకూర్ మండల ప్రజల అభిప్రాయాలపై ప్రభుత్వం సానుకూల ధోరణితో ఉందని కాంగ్రెస్ పెద్దలు తెలిపారు.

# నాచారం డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌కి వినతి

- నాచారం డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

**నేటి సాక్షి ఉప్పల్ జులై 29 :** నాచారం డివిజన్ సమస్యలపై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. నాచారం డివిజన్లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు విషయమై చర్చించడం జరిగింది. నూతన వార్డు కార్యాలయాని కి లిఫ్ట్ ఏర్పాటు, హిందూ స్మశాన వాటికను వైకుంఠ ధామముగా తీర్చిదిద్దుట,రైతు బజార్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము వి ఎస్ టి కాలనీకి మంజూరైన 20 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు పనులు తిరిగి రీవాల్యుయేషన్ చేయాలని,బాబా నగర్ లోని రెడ్డి స్మశాన వాటికలో అభివృద్ధి పనుల విషయమై, పటేల్ కుంట చెరువు సుందరీ కరణ మరియు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా



కోరడం జరిగింది. అన్ని అభివృద్ధి పనులకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగింది.

# అభివృద్ధి పనులు ఆపితే చట్ట పరమైన చర్యలు

- అభివృద్ధి పనులు ఆపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

**నేటి సాక్షి ఉప్పల్ జూలై 29 :** రామంతపూర్ భగయత్ వెంకట సాయి నగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో సాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్ట్ ను అధికారులను తప్పుదోవ పట్టించి సాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు ను వెయ్యకుండా అడ్డుకుంటున్నారని మంగళవారం వెంకట సాయి నగర్ కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసారు . ఈ మేరకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎవరు అభివృద్ధిని అడ్డుకుంటే వారిపైనా న్యాయ పరమైన చర్యలు చేపడతామని అన్నారు . ఇప్పటికే రామంతపూర్ భగయత్ కాలనీలకు కోటి రూపాయలు మంజూరు చేయించి డ్రైనేజీ లైన్లు పూర్తి చేయించామని శాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు కూడా త్వరలో శంకుస్థాపన చేసి పనులను పూర్తి చేయిస్తాను అని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు



గంధం నాగేశ్వరరావు , సర్వ సత్తయ్య యాదవ్, గోపాల్,ఆర్ .గోవింద్, ఏ విజయేందర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ గౌడ్, అశోక్, నవీన్, కీర్తి ,చారి, సయ్యద్, చారి , తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని మరింత బలపరిచే దిశగా కృషి చేయాలీ

- బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్1 నూతన కమిటీ ఏర్పాటు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ కార్యాలయంలో, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ రాజ భూపాల్ సహకారంతో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్1 నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందెల శ్రీరాములుని మరియు రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ నాయకులను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ "పార్టీని మరింత బలపరిచే దిశగా కృషి చేయాలని, వచ్చే ఏ ఎన్నికలైనా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసేలా ముందుకు సాగాలని" పిలుపునిచ్చారు. నూతనంగా నియమితులైన బాధ్యతలు:కార్పొరేషన్ ఉపాధ్యక్షులు: క్యారగారి అరవింద్, గుజ్జుల పద్మారావు, అగ్రిసెట్టి సైదులు, ఎ. నర్మదా ప్రధాన కార్యదర్శులు: రావుల మల్లేష్, కొంతం మురళీధర్ రెడ్డికోశాధికారి: అర్చన కార్యదర్శులు: ఎం. ప్రవీణ్ గౌడ్, చైతన్య శెట్టి, ఎస్. రామచందర్, పి. పద్మజ కార్యవర్గ సభ్యులు: మోర మహేందర్, వి. మౌనిక, సిహెచ్. స్నేహ, బి. అభిలాష్ రెడ్డి, బిల్లీ గణేష్, కే. కుమార్, దారా సంతోష్, ఎస్. లక్ష్మణ్, గడ్డం మధుతేజ నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, నడిగూడ యాదగిరి, కార్పొరేటర్లు అనిత ప్రభాకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోతిలాల్ నాయక్, నవార్ శ్రీనివాస్ రెడ్డి, మంగపతి నాయక్, చిత్రం శ్రీనివాస్, రేసు నరసింహారెడ్డి, పెరముని నరేష్ యాదవ్,





ఈరంకి వేణు గౌడ్ శ్రీనివాస్ నాయక్, మీనాక్షి, తీగల సురేందర్ రెడ్డి, రంగనాథ్, గణేష్ గౌడ్, అంతడుపుల మహేందర్, బంగారు రాహుల్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఈత,ఖర్జూర మొక్కలు నాటిన ఎక్సైజ్ ఎస్సై జమిల్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వ కొడుర్ వన మహోత్సవం లో భాగంగా నేడు గౌడ సొసైటీ భూమి లో 4 ఎకరాల లో 6000 ఈత,ఖర్జూర మొక్కలు నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో లో ఎంపీడీఓ రాం రెడ్డి ,ఎక్సైజ్ ఎస్సై జమీల్. ఎపిఓ వేణు. రాజేందర్ గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీ తాండ్ర చెన్నయ్య మరియు గౌడ్ సంఘం సభ్యులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## వైభవోపేతంగా నాగుల పంచమి




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం:** మండలంలోని రాయలు చెరువు గట్టున వెలసిన శ్రీ శక్తి పీఠంలో నాగుల పంచమి,మాస వారాహి పంచమి వైభవోపేతంగా జరిగింది మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో శ్రీ వారాహి దేవికి ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పృథ్వీ సూక్త యుక్త మృత్తికా పూజ, మంత్ర హెూమము అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఆనంతరం శ్రీ వారాహీ దేవి కి దివ్య పృథ్వీ సూక్తంతో జరిగిన ప్రత్యేక మృత్తికను భక్తులకు ప్రసాదంగా వితరణ చేశారు అనంతరం నాగుల పంచమి ( గరుడ పంచమి) సందర్భముగా నాగదేవతకు పంచామృత అభిషేకము,ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 500 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.భక్తులకు అన్నదానం చేశారు

## అడవులు,పులుల సంరక్షణకు అందరూ కృషి చేయాలి



**నేటి సాక్షి,వేమనపల్లి :** అడవులు,పులుల సంరక్షణకు అందరూ కృషి చేయాలని నీల్వాయి ఎఫ్ఆర్ఓ హఫీజోద్దీన్ అన్నారు.మంగళవారం అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నీల్వాయి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ పులుల,అడవుల ప్రాముఖ్యత గూర్చి అవగాహన సదస్సు నిర్వహించి, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పులులను సంరక్షిస్తేనే అడవులు బాగుండి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు, ఎఫ్ బీఓలు, ప్రధానోపాధ్యాయులు గిరిధర్ రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వాసవి మాత ఆలయంలో 9వ వార్షికోత్సవ పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 29 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో బుధవారం దేవాలయ 9వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలను నిర్వహిం చనున్నారు. ప్రతి ఏడాది దేవాలయం వార్షికోత్సవ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే దేవస్థానం అర్చకుడు హరి శంకర శర్మ ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలకు అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం కార్యక్రమం తో పాటు ఆదిత్యాయ నవగ్రహ మహా మండపారాధన, ప్రధాన కళాశాల ఆరాధన, ఆవాహం మహా మంగళహారతి తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే మంత్రపుష్పం, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. కావున ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వ కన్నయ్య శెట్టి కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# అర్ధరాత్రి విద్యుత్ అంతరాయం



**నేటి సాక్షీ చెన్నూరు టౌన్:** చెన్నూరు పట్టణంలోని చెన్నూరు మున్సిపాలిటీ నాల్గవ వార్డు లోని నల్గొండ పోచమ్మ వాడలో అర్ధరాత్రి వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయి వార్డుప్రజలకు ఇబ్బంది అవుతుందని కాంగ్రెస్ నాయకుడు పెండ్యాల శ్రీకాంత్ కు తెలుపగా వెంటనే కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి కి చెప్పడం తో వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్ఫామర్ రిపేర్ చేయించి నల్లగొండ పోచమ్మ వాడ ప్రజలకు విద్యుత్ సరఫరా చేయించారు దీనికి ప్రజలు సంతోషం వ్యక్త పరుస్తూ కార్మిక శాఖ మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు

# వెంకన్నకు దీపోత్సవం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి తిరునక్షత్రం సందర్భంగా ఉదయం ప్రత్యేక అభిషేకం అర్చనలు జరిగాయి సాయంత్రం దీపోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమాలు ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి నేతృత్వంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటకం దివాకర్, గుడిగే రాములు, ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి నరసయ్య, లలితా సేవా ట్రస్టు, మహిళలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తంగడపల్లి గ్రామంలో నాగుల చవితి



**నేటి సాక్షి రిపోర్టర్ చేవెళ్ల న్యూస్ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం దగ్గర శ్రావణమాసం శుద్ధ చవితి పంచమి తిధులను పరిష్కరించుకొని తంగడపల్లి పట్టణంలో మల్లికార్జున స్వామి ఆలయం దగ్గర నాగుల పంచమి వేడుకలు భక్తులు అత్వాంత వైభవంగా జరుపు కున్నారు భక్తులు కొలువై ఉన్న నాగేంద్రుడిని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోయడం అనాదిగా వస్తున్న అని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ గ్రామ చిన్నలు వివిధ సంఘాల నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రత్యేక పూజలు నిర్వహించిన గూడెం మహిపాల్ రెడ్డి



**నేటి సాక్షి పటాన్చెరు :** నాగుల పంచమి పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని, కట్ట నాగులమ్మ దేవాలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు, గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు.

# అంబేద్కర్ సంఘ భవనానికి నిధులు మంజూరు


- అంబేద్కర్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**నేటి సాక్షి, కొడిమ్యాల జూలై:29:** చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ చొరవతో అంబేద్కర్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం కొడిమ్యాల మండల కేంద్రంలోని అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ సంఘ భవనాన్ని 10 రోజుల క్రితం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు సందర్శించి త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేసి పూర్తి చేస్తామన్న మాట ప్రకారం DMFT నిధుల నుండి 5 లక్షలు, SDF నుండి 4.50 లక్షలు మొత్తం 9.50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ప్రొసిడింగ్ పత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అంబేద్కర్ సంఘ సభ్యులకు అందజేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేసినందుకు చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు డా.మేడిపల్లి సత్యం. చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ లకు అంబేద్కర్ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపిపి పర్లపెల్లి ప్రసాద్ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ లింగాల అజయ్, నేరెళ్ల మోహన్,పర్లపెల్లి శ్రావణ్,లింగంపెల్లి మహేష్,కట్ల చిరంజీవి, కల్లెపెల్లి మోహన్, కొత్తూరి శంకర్, చిలుముల శ్రీనివాస్,లింగాల అజయ్ అక్కేనపెల్లి సురేష్ ,కుల సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు

# ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్



**నేటి సాక్షి హుజూరాబాద్ :** పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలై ఇబ్బందులు పడ్డ లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గపరిధిలోని 5 మండలాలు,2 పట్టణాలు కలిపి 147 మంది లబ్ధిదారులకు 51,14,000/- విలువ చేసే చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు అందుకున్న వారు త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని,చెక్కుల పంపిణీ చేయడంలో అలసత్వం వహిస్తున్న కౌశిక్ రెడ్డి తన విధానం మార్చుకోవాలని సూచించారు. ప్రోటోకాల్ అని రెచ్చిపోయే కౌశిక్ రెడ్డి,చెక్కులు ఇచ్చే క్రమంలో సీఎం ఫోటో కట్ చేసి ఇవ్వడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు? .ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల రూప కల్పన చేస్తుందని, ప్రజా ఆమోదయోగ్య సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో మొదటి స్థాయిలో నిలుస్తుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పథకాలే రాబోయే స్థానిక పోరులో మమ్మల్ని గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, మార్కెట్ చైర్మెన్ లు, డైరెక్టర్లు, దేవస్థాన చైర్మెన్ లు సీనియర్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ఆటో మ్యుటేషన్ తో ఆస్తి మార్పు సులభతరం

- బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా ఉన్నాం.
- కమిషనర్ ఎన్.మౌర్య

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో మ్యుటేషన్ తో ఆస్తి మార్పు సులభతరం అవుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. మంగళవారం కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలో ఏదైనా ఆస్తులు కొనుగోలు చేసిన తరువాత వారి పేర్లపై మార్చుకునేందుకు ఆఫీసు ల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రభుత్వం నూతన విధానం తీసుకు వచ్చినదని అన్నారు. ఈ విధానం వలన స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత ఆస్తి వివరాలు, పన్నుల నమోదు ఆస్తి పన్నుల్లో ఆటోమేటిక్ గా మారుతాయని అన్నారు. ఈ విధానాన్ని ఆగస్టు 1 వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో మ్యుటేషన్ చేసేందుకు సమయం పడుతుందని ఈ విధానం ద్వారా త్వరగా పూర్తి అవుతుందని అన్నారు. తప్పు రికార్డులు లేకుండా సక్రమంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం అయిన p4 పథకాన్ని విజయవంతంగా నిర్వహించనున్నామని అన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని అన్నారు..మార్గదర్శకులు కూడా ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలను ప్రజల్లోకి సమర్థ వంతంగా తీసుకెళుతున్నామని అన్నారు.



# ఘనంగా సినారె జయంతి వేడుకలు

**నేటి సాక్షి - లక్షెట్టిపేట (రేగుంట ప్రసాద్):** అక్షయ సాహితి సృజన కళా వేదిక లక్షెట్టిపేట ఆధ్వర్యంలో జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత పద్మభూషణ్ ఆచార్య సింగిరెడ్డి నారాయణ రెడ్డి 94 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక గుడ్ షెఫర్డ్ హైస్కూల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సినారె ఫోటోకు పూలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు నూటెంకి రవీంద్ర మాట్లాడుతూ.. తెలుగు సాహితీ జగత్తులో వెలుగు దివ్వె సినారె అని కొనియాడారు. సాహిత్యంలో వారు రాసిన కావ్యాలు, గజల్లు, ప్రపంచ పదులు, సినీ గీతాలు విశేష ప్రాచుర్యము పొందాయని అన్నారు. విద్యావేత్తగా, సాహితీ వేత్తగా, రాజ్యసభ సభ్యులుగా, వక్తగా... ఇలా అనేక రంగాల్లో విశేషంగా రాణించడం ఆయనకే చెల్లిందని అన్నారు. మానవ పరిణామ క్రమాన్ని, జీవన పురోగతి విధానాన్ని విశ్వంభర అనే కావ్యంగా మలిచి జ్ఞానపీఠ్ అవార్డు పొందారని గుర్తు చేశారు. కవులు




రచయితలు వారి మార్గంలో నడవాలని సూచించారు. సంస్థ గౌరవ అధ్యక్షులు కందుల తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవులు రాజేశ్వరరావు, రాచకొండ శ్రీనివాస్, సుధాంశ్, కోమాకుల సందీప్, బిరుదుల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** మహేశ్వరం నియోజకవర్గం పరిధి సరూర్నగర్ డివిజన్లో...నిన్న రాత్రి సోమవారం రోజున తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాలుతొట్టెల/ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా మన బోనాలు నిలుస్తాయని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. డప్పుల దరువుకు అనుగుణంగా విన్యాసాలు.. శివసత్తులు పూనకాలు.. తొట్టెల, ఫలహారపు బండ్ల ఊరేగింపు, బోనాల ఉత్సవాలు సరూర్నగర్ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్పల్లి అశోక్ కుమారుడు మానస్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి బస్తీతో ఆషాఢం, శ్రావణం రెండు మాసాల పాటు ప్రతి ఇంట్లో బోనం



అమ్మవారికి సమర్పించుకుని తల్లికి పూజలు నిర్వహించి పిల్లలు, కుటుంబం, రాష్ట్రం చల్లగా ఉండేలా, పాడి పంటలతో ఏ కష్టాలు లేకుండా జీవించే భాగ్యం కలగాలని అనాదిగా ప్రతి సంవత్సరం బోనాల పండుగను నిర్వహించు కుంటున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు భక్తులు, అభిమానులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ సి నారాయణ రెడ్డి 94వ జయంతి వేడుకలు

- **తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ లో డాక్టర్ సి నారాయణ రెడ్డి 94వ జయంతి వేడుకలు**



**నేటి సాక్షి ఉప్పల్ జులై 29 :** టి సి బి రాష్ట్ర అధ్యక్షులు లారా అధ్యక్షతన జ్ఞానపీఠ అవార్డు రహిత సినీ గేయ కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి 94వ జయంతి సభను ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో ఫిలింనగర్లో మంగళవారం తెలంగాణ సినిమా వేదిక జై తెలంగాణ ఫిలిం జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సభకు ముఖ్య అతిథులుగా మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ సినీ నిర్మాతలు టి అంజయ్య జైహింద్ గౌడ్ లు టి సి వి గౌరవ అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి టీయూజేఏసీ సలహాదారుడు రంగారెడ్డి మౌనశ్రీ రచయిత సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి టిసివి రాష్ట్ర కార్యదర్శి మోహన్ బైరాగి సంగీత దర్శకులు బల్లేపల్లి మోహన్ నటులు మాణిక్ వైభవ్ నరసింహారెడ్డి సురేష్ రెడ్డి యువనిర్మాత పంజల శ్రవణ్ కుమార్ గౌడ్ తుల్జారెడ్డి డాక్టర్ ఇస్లాముద్దీన్ బాలు తదితరులు వక్తలుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం నుండి తెలుగు సాహిత్యం ఎన్నో పుష్కర అవార్డులు పొద్దున ఏకైక వ్యక్తి డాక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు ఎన్నో పాటలు కవితలు రాశారు విశ్వంభర కవిత్వానికి జ్ఞానపీఠ అవార్డు పద్మ విభూషణ్ అవార్డు కళా ప్రపూర్ణ ఎన్నో సాహిత్య అకాడమీ అవార్డులు తనకు వచ్చాయన్నారు సినిమా రంగంలో గులేబకావళి సినిమా నుండి ప్రారంభమైన ఆయన ప్రస్థానము 3000 పాటల వరకు రాశారని తన ప్రతిభ కృషిని పాలకులు గుర్తించాలని ఆయన జ్ఞాన మందిరాన్ని, ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు ఆంధ్ర తెలంగాణ సినిమా విభజన కూడా జరగాలని వారు డిమాండ్ చేశారు,ఈ జయంతి సభలో చంద్రన్న ప్రసాదు వెంకట్ స్వామి సుచరిత సుజి సినిమా కవులు కళాకారులు పాల్గొన్నారు డాక్టర్ సి నారాయణ రెడ్డి అవార్డు గ్రహీత రాజ్య సభ సభ్యులు గా ఎన్నో సేవలు అందించారు. పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ జై తెలంగాణ ఫిలిం జేఏసీ కన్వీనర్ మాట్లాడుతూ సి నారాయణ రెడ్డి తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా వేములవాడ మండలం హనుమాజి పేట గ్రామం రైతు కుటుంబంలో జన్మించారు, వారు 13వ ఏట నుండి పద్యాలు చెప్పడం ప్రారంభించారు వారి తండ్రి వ్యవసాయం చేసేవారు సి నారాయణ రెడ్డి ని కూడా తండ్రి వ్యవసాయం చేయమన్నారు కానీ నారాయణరెడ్డి పద్యాలు గజల్ సాహిత్యం పై పట్టు వదుల నీ విక్రమార్కుడిలా సినిమా చరిత్రలో వారుకంటూ ఒక ఒక ప్రత్యేక స్థానం ఏర్పడుచున్నారు. లెక్చరర్ గా ప్రొఫెసర్ గా రచయితగా ఒక రైతు బిడ్డగా ఎన్నో అవార్డులు అందుకున్న మహోన్నత వ్యక్తి తెలంగాణ లో జన్మించడం మనకు గర్వ కారణం. మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరి ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ కవులకు రచయితలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉంటుందని అందులో భాగంగా సి నారాయణ రెడ్డి విగ్రహం ట్యాంకు బండ్ పై ప్రతిష్టిస్తామని వేదికలపై తెలంగాణ ప్రభుత్వం చెప్పిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఇప్పటివరకు ఆచరణలో ఎందుకు జరగడం లేదు ఎందుకు పట్టించుకోవడం లేదు అని ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న జై తెలంగాణ ఫిలిం జేఏసీ సినీ కళాకారులు 24 క్రాఫ్ట్. తీగల రామన్న గౌడ్ నటుడు సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర కార్యదర్శి, నితీష్ బాబు నటుడు.రామ్ రెడ్డి, మాధవ్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో కుటిలబడిపోయిన సంక్షేమ హాస్టల్లు

- **మూడు హాస్టలను సందర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు**
- **సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన భోజనం లేకుండా విద్యార్థులు అనారోగ్యం పాలు**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి నగరంలో నెలకొన్న బీసీ ఎస్సీ - 3 హాస్టల్లోనూ వైయస్సార్ విద్యార్థి విభాగం హాస్టల్లో బాట కార్యక్రమంలో భాగంగా సందర్శించడం జరిగింది కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులతో పిల్లలు సంక్షేమ హాస్టల్లో పడుతున్న ఇబ్బందులు గురించి చర్చించారు ఒక కరపత్రాన్ని ఇచ్చి అందులో వారి యొక్క సమస్యలను నింపాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు తర్వాత మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా వ్యవస్థను పూర్తిగా నీరు గారు వస్తుందని అందులో ముఖ్యంగా ప్రభుత్వ విద్యని లేకుండా చేయాలన్న కుట్ర పన్నుతుందని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు కూటమి ప్రభుత్వానికి కనిపించకపోయాయని సాక్షాత్తు హైకోర్టు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించకుండా మౌనం వహిస్తున్నారని బీసీ ఎస్సీ ఎస్టీ పిల్లలంటే ప్రభుత్వానికి చులకనగా మారిపోయిందని గత ప్రభుత్వంలో హాస్టల్లో వసతులు అయితే నేమి గోరుముద్దలాంటి పథకాన్ని తెచ్చి విద్యార్థులకు బాసటగా నిలిచిన ముఖ్యమంత్రి ఒక జగన్మోహన్ రెడ్డే అంటూ విద్య వ్యవస్థను సమూల మార్పులు గత ప్రభుత్వంలో తెస్తే కూటమి ప్రభుత్వంలో క్రమేపి ఒక్కొక్కటి నాశనం చేస్తూ వస్తున్నారని కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారులిఈ కార్యక్రమంలో తిరుపతి నగర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు వి జస్వంత్ కుమార్ రెడ్డి ,చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఎన్ ప్రదీప్ కుమార్ ,మరియు విద్యార్థి నాయకులు వెంకటేష్ ,బాబు ప్రసాద్ ,చక్రి ,ఓం ప్రకాష్ రెడ్డి ,మధు ,ఢిల్లీ ,జయప్రకాష్ ,చక్రిధర్ ,తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం

- **రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.**



**నేటిసాక్షి,నారాయణపేట, జులై 29, ( ఇమామ్ సాబ్) :** మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యమని, అందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలన్నీ (గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీముబాకర్) మహిళల పేర్లతోనే అమలు చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబాలు, ఊర్లు, జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి దోహదం అవుతాయన్నారు. ఒక పెద్ద కుటుంబంలో ఎప్పటికైనా అన్నదమ్ములు భాగ పరిష్కారం చేసుకున్నట్లే ఉమ్మడి మక్తల్ నియోజకవర్గంలో ఉన్న మక్తల్, నారాయణ పేట 2009 లో విడిపోయి రెండు నియోజకవర్గాలుగా ఏర్పాటు అయ్యాయని, అయినా మక్తల్, నారాయణపేట వేరు కాదని, నారాయణపేట, మక్తల్ తనకు రెండు కళ్ళు అని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి మంత్రి హోదాలో తొలిసారిగా వచ్చిన ఆయన ఇక్కడి ఎస్.ఆర్.( పోలేపల్లి ఫంక్షన్ హాల్ ) గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి తో కలిసి నారాయణ పేట మండలం, పట్టణానికి చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు అర్హులందరికీ వచ్చాయన్నారు. నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి డాక్టరై , తొలిసారిగా ఎమ్మెల్యే గా ఎన్నిక అయిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి, తాను ముందు నుంచి ప్రజా జీవితంలోనే ఉన్నామని, ఈ రోజు తాను, డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి ఇక్కడ మాట్లాడటానికి కారణం ప్రజలే అన్నారు. మేము ఎప్పుడూ మీ సేవకులమే అని అన్నారు. తాను సామాన్యమైన జీవితాన్నే గడపాలని కోరుకుంటానని మంత్రి చెప్పారు. పవర్ పోతే ఈ హంగు ఆర్భాటాలు ఏమీ ఉండవని అన్నారు.అప్పట్లో ఏ దసరా ఉగాది దీపావళి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ పండగలకు మాత్రమే పేదల ఇంట్లో సోనా అన్నం తినే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రతి నిరుపేద ఆకలిని సన్న బియ్యంతో వండిన అన్నంతో తీరుస్తున్నామని తెలిపారు. కానీ ఈ ఎత్తిపోతల పథకాన్ని కూడా ప్రతిపక్షం అడ్డుకుంటుందని, మక్తల్ నుంచి నీళ్లు వెళ్లే ఊరుకోమని ప్రకటనలు చేస్తున్నారని, ఆ మాటకొస్తే ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నీళ్లు వదలక పోతే మన పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. దాదాపు లక్షా 25 వేల ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ఎత్తిపోతల పథకం వేరే ఎవరు సీఎం అయినా సాధ్యం అయ్యేది కాదని ఆయన తెలిపారు. ఇదో బృహత్తరమైన ఆలోచన అని మనం సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపాలి అన్నారు. నారాయణ పేట నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 మంజూరు చేశామని, వీటిని తొందరగా పూర్తిచేస్తే అదనంగా మరో 3500 ఇండ్లను మంజూరు చేయించే బాధ్యత తనది అని మంత్రి భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను ఇప్పించే బాధ్యత తనది అన్నారు. రూ.200 కోట్లతో నారాయణపేట కు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని చెప్పారు. మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, ఎంసీ హెచ్ వచ్చాయని, రాష్ట్రంలోనే మహిళలకు ఇచ్చిన మొదటి పెట్రోల్ పంపు నారాయణపేట లోనే ఉందన్నారు. 18 నెలలో ఈ నియోజకవర్గానికి ఎన్నో సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయన్నారు. 160 కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారునారాయణపేట కు న్యాయం చేయడం తన ధర్మం అన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ప్రతి మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని, కొత్త కార్డుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, అర్హులైన వారు మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకుంటే కొత్త కార్డులు వస్తాయని తెలిపారు. సీఎం ఏప్రిల్ నెలలో ప్రారంభించిన సన్న బియ్యం కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఆమె చెప్పారు. జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , బిల్లుల చెల్లింపు వేగంగా కొనసాగుతోందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ... పార్టీ అధికారంలో లేనప్పటి నుంచి తన నాన్న చిట్టెం వెంకటేశ్వర రెడ్డి కి మంత్రి వాకిటి శ్రీహరి తో మంచి సత్సంబంధాలు ఉండేవని తెలిపారు. ఈ రోజు మంత్రి పదవిలో బాబాయ్ శ్రీహరిని చూస్తే తనకు గర్వంగా ఉందన్నారు. తన శాఖల్లో ఏం అవసరం ఉన్నా , ఏం అడిగినా నారాయణపేటకు ఇవ్వాలని ఆమె కోరారు. నిరుపేదల ఎన్నో ఏళ్ల రేషన్ కార్డులు కల కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని, కొత్త కార్డుల అందుకున్న వారందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో తిరిగే సమయంలో చాలా మంది రేషన్ కార్డులు, ఇండ్ల గురించే అడిగారని, ఈ ప్రభుత్వంలో ఆ రెండింటితో పాటు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వచ్చిన 3500 ఇండ్లలో ఒక్క నారాయణ పేట కే 900 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. వచ్చిన వాటి గురించి ఎవ్వరూ చెప్పరని,రాని వాటి గురించే చెప్తారన్నారు. తాను సేవకురాలిగా పని చేసి వచ్చే మూడేళ్ల లో ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్ , మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీఓ రామచందర్ నాయక్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతు కుమార్,సివిల్ సప్లై అధికారి బాలరాజు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యాకదంబం ఆడియో పాట ఆవిష్కరణ

**నారాయణపేట జిల్లా విద్యాశాఖ సౌజన్యంతో**



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 29 :** పేట జిల్లాలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ మరియు వైవసి కార్యక్రమాల నిర్దేశించి కర్ని జిహెచ్ఎం బాదేపల్లి వెంకటయ్య గౌడ్ గారు రచించిన విద్యాకతంభం పాటను ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ నరసింహ చారి తనకి సంగీతం సమకూర్చడం జరిగింది. ఈరోజు నారంపేట కలెక్టరేట్లో కలెక్టర్ గారి చేతుల మీదుగా ఆడియో పాటను ఆవిష్కరించడం జరిగింది.

# అత్తను చంపిన కేసులో అల్లుడు అతని తమ్ముడు అరెస్టు

**వివరాలు వెల్లడించిన హుస్నాబాద్ ఏసిపి సదానందం**



**నేటి సాక్షి చేర్యాల:** తన భార్యతో కాపురం చేయనివ్వడం లేదని తన భార్య కాపురం చేయకుండా అత్త చెప్పే మాటలతో భార్య కాపురానికి రావడం లేదని అనుమానంతో సోమవారం నాడు అల్లుడు జక్కుల మహేష్(27) ధర్మారం, అతని తమ్ముడు జక్కుల హరీష్(25)ధర్మారం, ఎట్లయినా అత్త వజ్రమ్మ ను చంపితే కాపురం మంచిగా చేసుకోవచ్చని నిర్ణయించుకుని ఇద్దరు కలసి కమ్మకత్తి తీసుకొని బంజరు గ్రామానికి వెళ్లి అత్తతో మాట్లాడుతున్నట్టు మాట్లాడినట్లు నమ్మించి జక్కుల మహేష్ కత్తితో నరుకగా బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయింది. కేసు నమోదు చేసిన మద్దూర్ పోలీసులు, చేర్యాల సీఐ శ్రీను మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ ఇరువురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించి హత్యకు ఉపయోగించిన కమ్మ కత్తిని మరియు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని ఏసీపీ తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ కుటుంబాలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వాలని కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. క్షణికావేశంలో దాడులు చేయడం చంపడం మంచి పద్ధతి కాదని సూచించారు.

# గంజాయి పట్టివేత

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి మండలం రాయపట్నం శివారు లో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ ,పోలీస్ సిబ్బంది తో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక్క యువకుడు అనుమానస్పదంగా కనిపించగా అట్టి వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా, అతని వద్ద నిషేధిత 130 గ్రాముల గంజాయి దొరికినది. అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. యువత ఎలాంటి మత్తు పదార్థాలు, గంజాయి, మాదాకద్రవ్యాలకు బానిస కాకూడదు. నిషేధిత గంజాయి,మాదాకద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన, సరఫరా చేసిన వారిపై చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోబడును. మరియు గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీసు వారికి తెలుపగలరు..వారి వివరాలు గోప్యంగా ఉంచబడును అని ఎస్సై ఉదయ కుమార్ తెలిపారు

# మహెూదయ పాఠశాలలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండలం లోని లింగంపేట మహెూదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కరస్పాండెంట్ మాట్లాడుతూ శ్రావణ మాసంలో శుక్లపక్ష పంచమిని నాగుల పంచమి అంటారు. ఇది హిందువులు జరుపుకునే సాంప్రదాయమైన పండగ అన్నారు. పాఠశాల ఆవరణంలో ఉన్న పుట్టలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆవు పాలు, పువ్వులు, గోధుమల తో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెట్టి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, మంగలి కవిత, ఇందూరి సౌమ్య, కముటం స్వప్న, పాహిమ, మున్నిర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## యూరియా సరఫరాపై రైతులకు అపోహలు వద్దు

**మండల వ్యవసాయ అధికారి ఏఓ వాణి**



**నేటి సాక్షి పాలేరు ,జూలై 29 :** కూసుమంచి మండలంలోని కూసుమంచి మండల కేంద్రం , నరసింహులగూడెం, నేలపట్ల గ్రామాల్లో వ్యవసాయ అధికారి ఏఓ రామడుగు వాణి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో సరిపడా ఎరువులు ఉన్నాయని, మంగళవారం నాటికి 222 మెట్రిక్ టన్నుల యూరియా రైతుల కొరకు అందుబాటులో ఉన్నదని తెలియజేశారు. యూరియా కొరత ఉంటుందేమో అన్న అపోహతో రైతులు మొత్తం పంటకు సరిపడా యూరియా ఒకేసారి కొనుగోలు చేస్తున్నారని, ఈ విధంగా చేయడం వల్ల ఇబ్బంది కలుగుతుందని, సొసైటీల ద్వారా నిరంతరం రైతులకు అవసరానికి అనుగుణంగా యూరియా అందుబాటులో ఉంటుందని రైతులు ఈ విషయాన్ని గమనించి అవసరం మేరకే యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. యూరియాను అధికంగా వాడటం వల్ల లాభాలు కన్నా ఎక్కువగా నష్టాలు ఉంటాయని , భూమి సారం తగ్గుతుందని, చీడపీడల ఉధృతి అధికమవుతుందని, వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలియజేశారు. అందువలన రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

## క్షేత్రస్థాయిలో పని చేసిన వారికే పదవులు

**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో..పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు ఆశించే కాంగ్రెస్ ఆశావాహులు తమ పేర్లను రేపటి లోగా అందజేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మ-రోసారి స్పష్టం చేశారు. ఇప్పటికే పేర్లు ఇచ్చిన కాకుండా ఇంకా ఇవ్వని తుక్కుగూడ కార్యాలయంలో తన వ్యక్తిగత సిబ్బందికి అందజేయాలని కేఎల్ఆర్ సూచించారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారని కిచ్చెన్న చెప్పారు. ఆశావాహులు లిస్ట్ ను రెండ్రోజులుగా నటరాజన్ అందజేస్తామని... అందువల్ల ఎవరైనా పదవులు ఆశిస్తే వెంటనే తమ పేర్లను కార్యాలయంలో అందజేయాలని లక్ష్మారెడ్డి సూచించారు.జిల్లా పదవులు, బ్లాక్ కాంగ్రెస్, మండల, డివిజన్ కాంగ్రెస్, అనుబంధ సంఘాల పదవులు సహా ఇప్పటికే ఉన్న గ్రామ కమిటీలు, బూత్ కమిటీల మార్పులు- చేర్పులపై గ్రామస్థాయి నాయకులు చర్చించి ఫైనల్ లిస్ట్ ను తీసుకురావాలని కేఎల్ఆర్ కోరారు.

## సిర్పూర్ టీ లో ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం




**నేటి సాక్షి కొమరం భీం అసిఫాబాద్ ప్రతినిధి జులై 29 :** కొమురం భీంఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలో ఈరోజు అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా సిర్పూర్ టి మండల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం నుండి బస్ స్టాప్ చౌరస్తా వరకు జిల్లా పరిషత్ పాఠశాల పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం జూలై 29న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారని ఇన్చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పులుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత పులులు అంతరించిపోతున్న జాతి, వాటిని రక్షించడం మనందరి కర్తవ్యం. పులుల సంరక్షణ ద్వారా పర్యావరణ వ్యవస్థ సమతుల్యతను కాపాడవచ్చు మరియు భవిష్యత్ తరాలకు వాటిని అందించవచ్చు. పులులను రక్షించడం అంటే మన ప్రకృతిని, మన పర్యావరణాన్ని రక్షించుకోవడం ఇది మనందరి బాధ్యత అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, డి వై ఆర్ ఓ .శశిధర్, ఎఫ్ ఎస్ ఓ'. తులసీదాస్, తిరుపతి, అతరుద్దీన్, ప్రసాద్ రావు, మోతిలాల్, వందన, ఎఫ్ బి ఓ.లక్ష్మి, రవినా జాదవ్, శ్రీదేవి, అనూష, సంతోష్, మల్లికార్జున్, అరవింద్, అరుణ్ రెడ్డి, ఫారెస్ట్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ చూసి పథకాలు అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధం

- బాబు షూరిటీ మోసం గ్యారంటీ రచ్చబండ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి వెల్లడి



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (కర్లపాలెం)జూలై29 :** పార్టీలు చూసి పథకాలు అమలు చేయడం రాజకీయ వ్యవస్థలో రాజ్యాంగ విరుద్ధం అని దీనిని అన్ని రాజకీయ పార్టీలు ఖండించాల్సిన అవసరం ఉందని మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల వైసిపి ఇంచార్జ్ కోన రఘుపతి స్పష్టం చేశారు. కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీకి ఓటు వేసిన వారికి అసలు ఏమీ పనులు చేయవద్దని ముఖ్యమంత్రి స్థానంలో ఉండి రాజ్యాంగానికి విరుద్ధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేయుట ఎంతో దారుణమన్నారు. గత ప్రభుత్వంలో కులాలు మతాలు పార్టీలు చూడకుండా పథకాలు అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి దక్కుతుందన్నారు. రాజకీయాల్లో అలాంటి విలువలు విశ్వసనీయత పాటిస్తే నేడు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి పార్టీలు చూసి పనులు చేయండి అని వ్యాఖ్యానించటం రాజ్యాంగం విరుద్ధం కాదా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు మనం చేసిన ప్రమాణాలు ఒక్కసారి గుర్తుకు తెచ్చుకొని పనులు చేయాలన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పరిపాలన ఒక సువర్ణ అధ్యయమని అనంతరం నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు మరింత చేరువ అయ్యేలా నవరత్నాలు తీసుకొని వచ్చి వాటి ద్వారా పరిపాలన గడప వద్దకే తీసుకొని వచ్చారన్నారు. నేడు ఆ వ్యవస్థలు నిర్వీర్యం చేసి రాజకీయ కక్షల కోసం యంత్రంగాన్ని వాడుకుంటున్నారనీ ఆయన విమర్శించారు. ప్రజలు వీటిని గుర్తించి ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. అనంతరం ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాలు ప్రస్తుతం అమలు అవుతున్న తీరును ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాను ప్రసాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి ఎంపీపీ వనజ యూత్ కార్యదర్శి జయ భారతి రెడ్డి మండల యూత్ కన్వీనర్ సాగర్ వైసిపి నాయకులు యాకోబ్ బెనర్జీ రవి, రమేష్, ఎంపీటీసీలు ఆసిఫ్ అమీర్,ఉప సర్పంచ్ కృష్ణంరాజు, సీతాపతి హరిబాబురాజు, పెరుగు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ప్రగతి కోసం,సిఎస్ కు వినతి

**బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు**



**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల జిల్లా) జూలై29 :** బాపట్ల ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ ను కలిసి విన్నవించినట్లు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల పర్యటనకు వచ్చిన విజయానంద్ ను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ బాపట్ల కలెక్టరేట్ లో కలుసుకున్నారు. వివిధ అంశాలపై సిఎస్ తో చర్చించారు. బాపట్ల ప్రగతికి తీసుకోవాల్సిన అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బాపట్ల అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. వ్యవసాయ రంగంలో ఎత్తిపోతల పథకాల ఆవశ్యకతను సీఎస్ కు వివరించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు విషయాన్ని సిఎస్ తో చర్చించినట్లు తెలిపారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల సూర్యలంకను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహకారాన్ని అందజేయాలని సిఎస్ ను కోరినట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ విలేకరులకు తెలిపారు. పాండురంగపురం నుండి ఓడరేవు వరకు అభివృద్ధి చెందే అవకాశాలపై ప్రధాన దృష్టి సారించాలని కోరినట్లు నరేంద్ర వర్మ తెలిపారు. ఇదే సందర్భంలో ఎత్తిపోతల పథకాలకు అవసరమైన ట్రాన్స్ ఫార్మర్ల విషయం లో స్పందించాలని కోరారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా అవసరమైన సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కోరారు. బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలంలోని కట్టావాద రైతుల ఆందోళనను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సిఎస్ దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్ ఫార్మర్ లేకపోవడంతో అక్కడి రైతుల ఆందోళనను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో 800 ఎకరాలకు సాగునీరు అందించే కట్టవాద వంటకాలువకు అవసరమైన విద్యుత్ ను అందించేందుకు సహకరించాలని కోరారు. అటవీ శాఖ సంరక్షణలో ఉన్న భూమిని పర్యాటక శాఖకు కేటాయించాలని కోరారు. దీనివల్ల బాపట్ల సూర్యలంక పర్యాటక కేంద్రం అద్భుతంగా ఆవిష్కృతమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే సూర్యలంక అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున స్పందించిందని తెలిపారు. 97 కోట్ల రూపాయల మేర ఈ ప్రాంత అభివృద్ధికి కేటాయించినట్లు వెల్లడించారు. సూర్యలంక తీరం మరింత అభివృద్ధి చెందే పుష్కలమైన అవకాశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ఈ తీరాన్ని ఒక అద్భుతమైన మ-ణిహారంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. తాను చేసిన ప్రతిపాదనలపై సిఎస్ విజయానంద్ సాను కూలంగా స్పందించారని అన్నారు. భవిష్యత్తులో తన ప్రతిపాదనలు అన్ని అమలు జరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# తులం బంగారం ఎప్పుడు ఇస్తారు?

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

- కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలి



**నేటి సాక్షి హుజూరాబాద్ :** కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఇల్లంతకుంట 34 కళ్యాణ లక్ష్మి చెక్కులు హుజురాబాద్ టౌన్ 19 చెక్కులు సుమారు 53 లక్షల 6వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు అలాగే కమలాపూర్ కి 12 లక్షల విలువగల 49 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులతోపాటు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభ-భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

- కిక్కిరిసిన ప్రధాన ఆలయాలు
- మనాలలో పోటెత్తిన మహిళలు, భక్తులు



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** నాగుల పంచమికి హైందవ సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. పంచమి నాడు నాగదేవతలను ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుతాయన్నది హిందువుల నమ్మకం. నాగ పంచమిని మంగళవారం రుద్రంగి మండల వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. ప్రధాన ఆలయాలన్నీ మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి రుద్రంగి మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం, శివాలయం,అయ్యప్ప దేవాలయం తదితర ఆలయాల వద్ద నాగుల చవితి వేడుకలు జరిగాయి. రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో తెల్లవారుజామునే మహిళలు పుట్టల వద్దకు చేరుకుని పసుపు, కుంకులు వేసి పుట్టలో పాలు పోసి, నైవేద్యాన్ని సమర్పించి పుట్టలో పాలు పోసి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి మహిళలు, భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తుల సందడి కనిపించింది. చిన్నారులు సైతం పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి-వాటిని సంరక్షించాలి

- తిప్పాపూర్ గోశాలలో వన మహోత్సవం
- మొక్కలు నాటిన ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వన మహోత్సవాన్ని వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కదంబ, ఇతర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాను రాను అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ఆక్సిజన్, పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. గ్రామాల్లో.. పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో పండ్ల, పూల మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటేటప్పుడు స్తంభాల కింద, గోడల వద్ద పెట్టవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం.. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయం, నియోజకవర్గం, పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. వేములవాడ ఆలయం, పట్టణ అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే తిప్పాపూర్ గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో నాలుగు అధునాతన పద్ధతిలో విశాలమైన గోశాలల నిర్మాణానికి సీఎం అధ్యక్షతన కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. వేములవాడ ఆలయానికి సంబంధించి కూడా ఆధునాతన వసతులతో గోశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ, ఇతర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పౌరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కదంబ మొక్కలకు మొక్కలు దేవత మూర్తులకు ఎంతో ప్రీతిపాత్రమైనవని వివరించారు.

**- ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ కోసం కృషి : కలెక్టర్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. తిప్పాపూర్ గోశాల ఆవరణలో సివిల్ వర్క్స్ కొనసాగుతున్నాయని వాటిని విప్ తో కలిసి పరిశీలించామని తెలిపారు. కోడెలకు పచ్చి గడ్డి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మర్రిపల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరించారు. మూడు నెలల్లో పచ్చి గడ్డి అందుబాటులోకి రానుందని వెల్లడించారు. కోడెలకు అవసరమైన పచ్చిగడ్డి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని కాంట్రాక్టర్లపై ఆధారపడే ఇబ్బంది ఉండదని ఈ విషయంలో స్వయం సమృద్ధి సాధించామని స్పష్టం చేశారు. ఆ మేరకు డబ్బులు ఆదా అవుతాయని వెల్లడించారు. గోశాలలో ఒక్కో సమస్య ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొరాదాబాద్ లోని గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని గుర్తు చేశారు. తిప్పాపూర్ గోశాల కూడా ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయి మున్సిపల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రిన్సిపల్ పై ఎమ్మెల్యే సీరియస్



**నేటి సాక్షి హుజూరాబాద్ :** పాఠశాలలో పర్యవేక్షణ లోపం పల్లె విద్యార్థులను ఎలుకలు కొరికాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ఎంజేపీ సైదాపూర్ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఇటీవల అక్కడ విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటనపై ఎమ్మెల్యే స్వయంగా పర్యవేక్షించి విద్యార్థుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గురుకుల పాఠశాలలు ఉత్తమంగా నడిచాయి. ఇప్పటివరకు గురుకులల్లో 100కి పైగా విద్యార్థులు మృతి చెందారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో పర్యవేక్షణ లోపం వల్లే విద్యార్థులపై ఎలుకలు దాడి చేశాయన్న ఎమ్మెల్యే, ప్రిన్సిపల్ ఆగ్రహం వ్యక్తం చేశారు .మీ పిల్లలను ఎలుకలు కరిచితే ఇలాగే చూడగలరా...? అని ప్రశ్నించారు. విద్యార్థులను తమ సొంత పిల్లల్లాగా చూసుకోవాలని, వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్న ఆయన కేసీఆర్ హయాంలో ఒక్కో విద్యార్థిపై రూ. 1,25,000 ఖర్చు చేసి ఉత్తమ విద్యను అందించారు అని గుర్తు చేశారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే, బాధ్యత లేకుండా వ్యవహరించిన ప్రిన్సిపల్ రాణిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిత్వ పదవిని సీఎం చేతిలో పెట్టుకొని విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ విద్యార్థుల పక్షాన నిలుస్తుందని, విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# ప్రైవేటుకు ధీటుగా మరింత నాణ్యమైన విద్య

- పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (అద్దంకి)జులై29 :** ప్రైవేటు స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని విభాగాల్లోనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం, తిమ్మనపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు సుమారు 131 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు విద్యార్థులతోనూ మంత్రి మాట్లాడారు. పుస్తకాలు, యూనిఫాంతో పాటు మధ్యాహ్న భోజనం నాణ్యతపై పలువురిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించి ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అంటూ విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలకు ప్రహరీ గోడతో పాటు పాత భవనం స్థానంలో కొత్తది కావాలంటూ కొందరు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వీటిపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. ప్రహరీ గోడతో పాటు పాఠశాలకు నూతన భవనాన్నిఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాఠశాల వరకు తారు రోడ్డు వేయిస్తామని చెప్పారు. అనంతరం గ్రామ స్థాయిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. పోటీతత్వంతో కూడిన నాణ్యమైన విద్యను అందించేలా, మంచి వాతావరణం ఉండేలా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నామని వెల్లడించారు. దూర ప్రాంత విద్యార్థులు డ్రాప్ అవుట్స్ కాకుండా సైకిళ్లను అందిస్తున్నామని తెలిపారు. పేరెంట్స్, టీచర్స్ కమిటీ కూడా పాఠశాల పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. అదే విధంగా గ్రామ పెద్దలు కూడా అప్పుడప్పుడూ పాఠశాలలకు వచ్చి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. పీ4 పథకం ద్వారా సమాజంలో సమూల మార్పుల వస్తాయని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. అట్టడుగు వర్గాల వారికి, ఆర్థిక బలహీనులకు సహాయం చేసేందుకు ఉన్నత వర్గాల వారు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించిన కేసీ పుల్లయ్య ఫౌండేషన్ నిర్వాహకులను, అసిస్ట్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

**ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తాం - మంత్రి గొట్టిపాటి రవికుమార్**

గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయరాణి తో కలిసి కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష నిర్వహించారు. పునరావాస కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మణికేశ్వరం ఎస్సీ కాలనీల నివేశ స్థలాల కేటాయింపు ప్రక్రియ గురించి ఆరా తీశారు. భూములు ఇచ్చిన రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల రూ. 13 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని కేటాయింపులు చేశామని పనులు ప్రారంభించాలని యస్.డి.సి ను ఆదేశించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

## వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (పిట్టలవానిపాలెం)జులై29 :** వాహనదారులు నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం సాగించాలని ఎస్సై శివకుమార్ అన్నారు. పిట్టలవాని పాలెం మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్గేట్ హైవే వద్ద మంగళవారం వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల పై కేసులు నమోదు చేశారు. తదుపరి ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన పత్రాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు లేని పక్షాన జరిమానా విధిస్తామని ఈ తనిఖీలలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ

**పుట్టినరోజు సందర్భంగా**








**నేటి సాక్షి జిన్నారం :** బొల్లారం మున్సిపల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, కుమారుడు కొత్వాల్ జయరాం రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా, సమాజ శ్రేయస్సు తమ శ్రేయస్సు గా భావించి అహర్నిశలు కష్టపడుతున్నటువంటి ఆశ వర్కులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఎప్పుడు ప్రజల కోసం రాత్రి పగలు తేడా లేకుండా ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన ఆశ వర్కర్లు వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను చూడడం సమాజ శ్రేయస్సు కోసం కష్టపడే ఆశ వర్కర్లకు మా కుమారుడి, పుట్టినరోజు సందర్భంగా చీరలు ఇవ్వడం చాలా సంతోషంగా భావిస్తున్నానని కేజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి అన్నారు. బొల్లారంలోని చర్చి బస్తిలో ఉండే మనెమ్మ కుమారుడు రవి 30 సంవత్సరాలు లివర్ సమస్య తో బాధపడుతున్నడు నేను పెన్షన్ తోనే జీవనం సాగిస్తున్నాను నాకు ఏదైనా సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెంటనే స్పందించి తన ఇంటికి వెళ్లి మూడు నెలల సరిపోయే నిత్యవసర సరుకులు ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఇచ్చి బాధపడకమ్మా ఒక కొడుకులా నేను నీకు అండగా ఉంటాను ఏ అర్ధరాత్రి ఇబ్బంది కలిగిన వెంటనే నాకు ఫోన్ చేయమని తెలిపారు.

## టీడీపీ సీనియర్ నాయకులుని పరామర్శించిన ఎం యల్ ఏ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**కార్వేటినగరం:- మండలం పరిధిలోని ఆర్ కె వి బి పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగభూషణం రెడ్డి ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి కింద పడడంతో పక్క టెముకలు విరిగి తిరుపతి ప్రవేట్ వైద్యశాలలో చేరారు. వైద్యం చేసుకొని తిరిగి ఇంటికీ వచ్చి విశ్రాంతి తీసుకొంటున్న ఆయనను ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ మంగళవారం పరామర్శించారు. ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబానికి మనో ధైర్యం ఇచ్చి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ పార్టీ కార్యకర్తలకు.. ఏ ఇబ్బంది వచ్చిన.. వారిని ఆదుకుంటుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ మండల అధ్యక్షులు చెంగల్ రాయ మందడి, మండల యూత్ జనరల్ సెక్రటరీ ఢిల్లీ బాబు , నాయకులు ఈశ్వర్.,ప్రధాన కార్యదర్శి రాజేందర్,రెడ్డి రాజా, జోతినాథ్, య స్సీసెల్ కార్యదర్శి చెంగల్ రాయలు, సోమశేఖర్ యాదవ్, ముని తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి సహకారంతో చెరువు కాలువ పూడిక పనులు

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల తాజా, మాజీ ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ మరియు 10వ వార్డ్ మాజీ సభ్యులు ధరావత్ రాము నాయక్ సహకారంతో కొండ్రపోల్ రైతులకు ఉపయోగార్థం గ్రామ చెరువు కాలవ పూడిక తీత పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిడతపల్లి సైదులు, 10 వ వార్డ్ మాజీ సభ్యులు ధరావత్ రాము నాయక్, 5వ వార్డ్ మాజీ సభ్యులు తాళ్ళపల్లి మహేష్, కొండా చంద్రయ్య యాదవ్, పరంగి సురేష్, పగిడి గంగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి ని నిర్వహించిన రాజారాంపల్లి గ్రామస్తులు



**నేటిసాక్షి( కె గంగాధర్) పెగడపల్లి దినపత్రిక జులై 29 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో శ్రావణమాసం నాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో మంగళవారం ఉదయం ఆలయాలకు చేరుకుని పూజలు చేశారు నాగదేవత పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ గ్రామాలలో గల నాగదేవత పుట్ట ల వద్ద మహిళా భక్తులచే సందడి నెలకొని పూజలు నిర్వహించారు. పెగడపల్లి మండలంలోని పలు ఆలయాలకు మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూలై 29 :** సోమవారం రాత్రి 8:00 గంటలకు సమయంలో గుర్తు తెలియని 50-55 సం.ల మధ్య వయసు గల పురుషుని మృతదేహాన్ని గుర్తించినట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై పీ లక్ష్మయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే మిర్యాలగూడ రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతం లోని ఆర్ పి ఎఫ్ కొత్త బిల్డింగ్ కు ఉత్తరాన వాటర్ ట్యాంక్ తండా కు వెళ్ళే రోడ్డుకు 70 మీటర్ల దూరంలో గల ఖాళీ స్థలంలో చనిపోయి అతని శరీరం పై రంగు డ్రాయర్ మాత్రమే ధరించి ఉన్నాడని స్థానికుల సమాచారము ప్రకారం చనిపోయిన వ్యక్తి గత వారం రోజుల నుండి మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిసరాలలో బిక్షాటన చేస్తూ తిరుగుచు%శీ%దేవాడని తెలిసిందని, ఆ వ్యక్తి ని ఇప్పటివరకు ఎవరు గుర్తించబడనందున, శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు భద్రపరచడం జరిగిందని, రైల్వే ఆర్ పి ఎఫ్ పోలీస్ వారి ఫిర్యాదు పైన కేసు నమోదు చేసి, ఇట్టి సమాచారాన్ని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిసినవారు 8712670189, 8712670151 ఈ నెంబర్లకు ఫోన్ చేయగలరని తెలిపారు.

# వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సేవలు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో. డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలు అభినందనీయమని. గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ అన్నారు. మంగళవారం గోదావరిఖని చంద్రబాబు కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు, గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోని. హాలీవుడ్ షూస్ నిర్వాహకులు షేక్ జాన్ మహమ్మద్, తాజ్ సహకారంతో .వెలుగు సామాజిక స్వచ్ఛ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ హాజరై షూ పంపించేశారు. అనంతరం మాట్లాడారు... హాలీవుడ్ షూ యాజమాన్యం సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో షూలు సాక్స్ లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ పిల్లల్ని స్కూలుకు పంపించాలని అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు అవసరమయ్యే వాటిని అందిస్తామని సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కిరణ్ కుమార్, అధ్యాపకులు రామలక్ష్మి, స్వప్న తో పాటు బొల్లం మధు, షేక్ జాన్ మహమ్మద్, టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

ఎమ్మెల్సీ దండే.విఠల్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 29:** కెరమెరి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ . జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే .తో కలసి నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ .మాట్లాడుతూ. గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. నేడు ప్రజ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ ఆకాస్మిక తనిఖీ

- **కాగజ్‌నగర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ ఆకాస్మిక తనిఖీ చేసిన వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్**



**నేటి సాక్షి. కొముురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 29** :కొముురం భీం జిల్లా కాగజ్నగర్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి వైద్య సదుపాయాల పై అడిగి తెలుసుకున్నారు కమిషనర్ ఆసుపత్రి లో సౌకర్యాలు మెరుగుపడేల చర్యలు చెపట్టాలని వర్షం కాలంలో సిజినల్ వ్యాదులు వస్తున్న నేపథ్యంలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని అన్నారు అనంతరం ఆసుపత్రి లో పలు సమస్యలు బాగ ఉన్నయని సూపరింటెండెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు ప్రభుత్వం నుండి నిధులు వచ్చిన కాంట్రాక్టు కార్మికులకు జీతాలు ఇవ్వడంలేదని కమీషన్ దృష్టకి తీసుకెల్లగా ప్రభుత్వంని బద్నాం చేస్తున్నరని మండి పడ్డారు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని డి.ఎం.హెచ్.ఓసూపరింటెండెంట్ ఆదేశించారు

# బోగస్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్ల తయారీ ముఠా అరెస్టు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** రెండు వేర్వేరు సంఘటనల్లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగిస్తూ బోగస్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్లను తయారీ చేసున్న రెండు ముఠాలకు సంబంధించి 15 మందిని కేటుగాళ్ళను టాస్క్ ఫోర్స్, హన్మకొండ, మీల్స్ కాలనీ, కెయూసి పోలీసులు ఆర్.టి.ఏ అధికారులతో సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా మరో ఐదుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు 6 డెస్క్ టాప్ కంప్యూటర్లు, 2 ల్యాప్ టాప్లు, 2 థర్మల్ ప్రింటర్స్, 17 సెల్ ఫోన్ల తో పాటు కంప్యూటర్ చిప్ తో కూడిన పివిసి కార్డులు, కార్డు ప్రింటింగ్ కు అవసరమైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1. యం.డి ఆసిఫ్ ఖురేషి (46), హన్మకొండ, 2. వడ్లకొండ శ్రీనివాస్ (46) హన్మకొండ, 3. యం.డి నవాబ్ (60), లెబర్ కాలనీ, వరంగల్, 4. యం.డి సాబీర్ (44), ఎల్.బి నగర్, 5. మణికంటి ప్రభాకర్ రెడ్డి(50), నయీంనగర్, హన్మకొండ, 6. గుగ్గిళ్ళ చెర్రిబాబు (50), కాపువాడ, హన్మకొండ, 7. కెషోజు రాజ్కుమార్ అలియాస్ డి.ఎల్ రాజు (49), గుడిబండల్, హన్మకొండ, 8. యం.డి ఆసిఫ్ (29), కరుణాపురం, ధర్మసాగర్, 9. అంకం శ్రీనివాస్ (50), ధర్మసాగర్, 10. గొనెల రమేష్ అలియాస్ వాగ్దేవి రమేష్ (41), సుధానగర్, హన్మకొండ, 11. ఎన్. శశివర్ధన్ (31), ఫోర్టు వరంగల్, వరంగల్, 12. నరిశెట్టి రాజేష్ (37), కరీమాబాద్, వరంగల్, 13.తండ దిలీప్ కుమార్ (29), శాయంపేట హవేలి, గీసుగొండ, 14. ముజ్జిగ ఓంప్రకాశ్ (31), నక్కలపెల్లి, వరంగల్, 15. ముషిపట్ల అక్షయ్ కుమార్ (29), ఫాతీమానగర్, కాజీపేటకు చెందిన వారిగా గుర్తించడం జరిగింది. ప్రస్తుతం పరారీలో వున్న నిందితులు లక్ష్మమ్మ, సతీష్, వేల్పుల ప్రశాంత్, దేవులపల్లి శ్రావణ్, మామిడి రాజు ఏ భూపాలపల్లి రాజు వున్నారు. పట్టుబడిన నిందితుల్లో అధికశాతం ఆర్.టి.ఓ బ్రోకర్లు మరియు వాహన కన్సల్టెన్సీ యజమానులు వున్నారు.సదరు వాహన ఫైనాన్స్ సంస్థలు తిరిగి విక్రయించే సమయంలో తప్పనిసరిగా ప్రేష్ రిజిస్ట్రేషన్ కార్డు కొసం ఆర్.టి.ఓ కార్యాలయానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. కాని వాహన ఫైనాన్స్ సంస్థలు అలా చేయకుండా స్వాధీనం చేసుకున్న వాహనాలను నేరుగా స్థానికంగా వున్న వాహన కన్సల్టెన్సీ వ్యాపారస్తులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లతో పాటు ఓరిజినల్ వాహన రిజిస్ట్రేన్ కార్డు లేకుండా వాహనాన్ని విక్రయించేవారు. దీనితో వాహన కన్సల్టెన్సీ వ్యాపారస్తులు వాహనాలను విక్రయించేందుకుగాను అవసరమైన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాల కొసం ప్రధాన నిందితులను సంప్రదించేవారు. దీనితో నిందితులు కన్సల్టెన్సీ ద్వారా విక్రయించే వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్లైన్ ద్వారా సేకరించి, ఆన్లైన్ లో కొనుగోలు చేసిన పి.వి.సి. కార్డ్ లపై మరియు ఆర్.టి.ఓ కార్యాలయముల నుండి అక్రమంగా వివిధ మార్గాల్లో సేకరించిన ఓరిజినల్ కార్డులపై థర్మల్ ప్రింటింగ్ మిషన్ ద్వారా ఒరిజినల్ తరహాలో రిజిస్ట్రేషన్ కార్డులను తయారు చేసి కన్సల్టెన్సీ వ్యాపారస్తులకు అందించడంతో కన్సల్టెన్సీ వ్యాపారస్తులు వాహన ఫైనాన్స్ సంస్థల నుండి కొనుగొలు వాహనాలను ప్రజలకు విక్రయిస్తూ బోగస్ రిజిస్ట్రేషన్ పత్రాలను ఉపయోగించి ఆన్లైన్ లో ఫ్రెష్ రిజిస్ట్రేషన్ లను ఆర్.టి.ఏ నుండి జారీ చేయిస్తున్నారు. మరో సంఘటనలో కె.యూ.సి మరియు మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు అరెస్టు చేసిన నిందితులందురు ఆర్.టి.ఏ బ్రోకర్లుగా పనిచేస్తూ ఫిట్నెస్ సర్టిఫికేట్ రెన్యూవల్ అవసరం ఉన్న వాహనాలకు మరియు ఓనర్ షిప్ ట్రాన్స్ఫర్ సమయంలో ఆర్.టి.ఏ నిబంధనల ప్రకారం వాహన భీమ పత్రాలు తప్పనిసరి కావున దానిని ఆసరాగా చేసుకొని, అవసరమైన భీమా పత్రాల కొసం ఈ ముఠా సభ్యులు ముందుగా ఒక ఓరిజినల్ భీమా పాలసీని తీసుకొని, వారికి వున్న పరిజ్ఞానంతో పాలసీపై ఉన్న వివరాలను మార్చి వాటి స్థానంలో వారికి కావల్సిన వాహన వివరాలు, కావాల్సిన పాలసీ గడువు తేదీలతో కూడిన బోగస్ వాహన పాలసీలను రూపోందించేవారు. ఈ విధంగా రూపొందించిన భీమా పత్రాలను ఆర్.టి.ఓ కార్యాలయానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసి ఫిటెనెస్ రెన్యూవల్ సర్టిఫికెట్ పొందే విధంగా నిందితులు వాహన దారులకు సహకరిస్తూ వారి వద్ద నిందితులు పెద్ద మొత్తంలో డబ్బు వసూళ్ళుకు పాల్పడేవారు. రెండు వేర్వురు సంఘటనల్లో హన్మకొండ పోలీసులు ఆరుగురుని అరెస్టు చేయగా, మీల్స్ కాలనీ పోలీసులు ఆరుగురుని, కెయూసి పోలీసులు మరో ముగ్గురుని అరెస్టు చేసారు. ఈ రెండు సంఘటనల్లో నిందితులు బోగస్ రిజిస్ట్రేషన్ కార్డ్స్, బోగస్ భీమా పత్రాలను అందజేయడం ద్వారా పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. అలాగే ఆర్.టి.ఓ విభాగానికి సంబంధించి ఎవరైన ఉద్యోగులు నిందితులకు సహకరించారనే కోణంపై పోలీసులు విచారణ జరుపుతున్నట్లుగా సెంట్రల్ జోన్ డిసిపి వెల్లడించారు. నిందితులను పట్టు కొవడంలో ప్రతిభ కనబరిచన వరంగల్ ఏసిపి శుభంప్రకాశ్, హన్మకొండ ఏసిపి నర్సింహరావు, టాస్క్ఫోర్స్ ఏసిపి మధుసూధన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్, బాబులాల్, పవన్ కుమార్ మరియు కెయూసి, మిల్స్ కాలనీ, హన్మకొండ ఇన్స్పెక్టర్లు రవికుమార్, రమేష్, శివకుమార్ తో పాటు, టాస్క్ఫోర్స్, కెయూసి, మిల్స్ కాలనీ, హన్మకొండ పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డిసిపి అభినందించారు.